తిరుమల తిరుపతి దేవస్థానములు

సప్తగిరి

సచిత్రమాసపత్రిక

అక్టోబరు 2015

వెల రూ.5/-



తిరుమల
శ్రీ వేంకటేశ్వరస్వామివారి
నవరాత్రి బ్రహ్మోత్సవాలు

అక్టోబరు 14 నుండి 22 వరకు



పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా, నెల్లూరులో తి.తి.దే. ఆధ్వర్యంలో నమూనా ఆలయంలో ఆగష్టు 8 నుండి 16 వరకు జరిగిన శ్రీవేంకటేశ్వరవైభవోత్సవ దృశ్యాలు.

దృశ్యవివరణ : 1. స్వామివారి అభిషేకం. 2. స్వామివారికి హారతి, 3. ఉభయదేవేరులతో శ్రీవారు 4. స్వామివారి తిరుప్పావడ సేవ,
5. శ్రీవారి కల్యాణోత్సవం, 6. వైభవోత్సవాలను తిలకిస్తున్న భక్తులు,
7. ఈ ఉత్సవాలలో పాల్గొన్న మంత్రివర్యులు, తి.తి.దే. అధ్యక్షులు, కార్యనిర్వహణాధికారి

తిరువీధుల మెరసీ దేవదేవుఁడు
గరిమల మించిన సింగారముల తోడను

తిరుదండెలపై నేఁగీ దేవుఁడిదే తొలునాఁడు
సిరుల రెండవనాఁడు శేషుని మీద
మురిపేన మూఁడోనాఁడు ముత్యాలపందిరి క్రింద
పొరి నాలుగోనాఁడు పువ్వుఁ గోవిలలోను

గక్కన నయిదవనాఁడు గరుడుని మీఁదను
యెక్కెను ఆరవనాఁడు యేనుఁగ మీఁద
చొక్కమై యేడవనాఁడు సూర్యప్రభలోనను
యిక్కువఁ దేరును గుఱ్ఱమెనిమిదో నాఁడు

కనకపుటందలము కదిసి తొమ్మిదోనాఁడు
పెనచి పదోనాఁడు పెండ్లిపీఁట
యెనసి శ్రీవేంకటేశుఁ డింతి యలమేల్మంగతో
వనితల నడుమను వాహనాల మీఁదను

(7 వ సంపుటం -192 వ సంకీర్తన)





పదినాళ్ల బ్రహ్మోత్సవ వేడుకలను
తిరుమల పురవీధుల్లో
శేషవాహనం నుండి రథోత్సవం వరకు
వివిధ వాహనాల మీద
ఊరేగే శ్రీవారి వైభవాలను
అన్నమాచార్యులు వర్ణించిన కీర్తన ఇది.

మీ మాట

పాఠకులకు వరం

అంతర్జాలంలో సప్తగిరిపత్రికను అందుబాటులోకి తేవడం అనే విషయం పాఠకులందరి మీద కురిసిన పన్నీటిజల్లు. క్రమం తప్పకుండా సప్తగిరి చదివే పాఠకులకి ఇది ఒక వరం. శ్రీమన్నారాయణుని అవతారంగా తలచే శ్రీహయగ్రీవఅవతారం విశేషాలు ఆగష్టు సంచికలో చక్కగా అందజేశారు.

– సన్నీకలగ, హైదరాబాదు

ఆణిముత్యం

'జూలై' సంచికలో జపయజ్ఞప్రశస్తి గురించి చక్కగా వివరించారు. ఎటువైపు కూర్చొని జపించాలి, కరమాల, అక్షరమాల గురించి బాగా చెప్పారు. సంపాదకీయంలో గురుపౌర్ణమి గురించి, గోదావరి పుష్కరాల గురించి బాగా వివరించారు. ప్రతిశీర్షిక ఆణిముత్యంలాంటిది.

–కానుకుర్తి హరినాథరావు,కొట్టాంకొలత్తూర్, తమిళనాడు

ఆసక్తిభరితం

జూలై సంచికలో పుష్కరగోదావరి గురించి వివరంగా తెలియజేశారు. పూరిజగన్నాథస్వామి విశేషాలు ఆకట్టుకున్నాయి. సి.నారాయణరెడ్డిగారి మందార మకరందాలు పరిమళించాయి. శబరి రచన ఆసక్తి కల్గించింది. తొలి ఏకాదశి విశిష్టత అబ్బురపరచినది. ప్రహ్లాదుడు మాకు ఆహ్లాదం కలిగించాడు. పుష్కరదర్శిని పుష్కరమార్గదర్శినిగా గోచరించినది.

– ఎ.మోహన్‌రావు, గంపలగూడెం, కృష్ణాజిల్లా

2015, నవంబరు నెలలో తిరుమల తిరుపతి దేవస్థానముల ఉత్సవ విశేషాలు

11	**దీపావళి పండుగ, శ్రీధనలక్ష్మీపూజ, కేదారగౌరి వ్రతం**
15	**నాగులచవితి**
17	**స్కంధషష్ఠి**
18	**తిరుమల శ్రీవారి పుష్పయాగం**
23	**కైశిక ద్వాదశి**
25	**కపిలేశ్వరస్వామి సన్నిధిన కృత్తికాదీపోత్సవం**

దిద్దుబాటు

'సప్తగిరి' సెప్టెంబరు సంచికలో రెండు పొరపాట్లు దొర్లాయి

1. శ్రీమతి ఎస్.మాధవీలత రాసిన 'అన్నమయ్య సంకీర్తనల్లో నారాయణతే నమో నమో' వ్యాసంలో 'తోదయమంగళం' అనబడే లాలిపాటలలో (పుట 18) అనే పంక్తిలో లాలిపాట బదులు తొలిపాట అని చదువుకోగలరు.
2. డా॥ కె.బి.రాజేంద్రప్రసాద్ రాసిన 'శ్రీకృష్ణావతారం' వ్యాసంలో శ్రీకృష్ణుడు పదహారు వేలమంది గోపికలను వివాహమాడినట్లు పేర్కొనబడింది. (పుట 47). ఇది పొరపాటు శ్రీకృష్ణుడు పెళ్లాడినది గోపికలను కాదు, నరకుడి చెఱనుండి విముక్తి పొందిన రాజకుమార్తెలను.

ఈ సవరణలను మా దృష్టికి తెచ్చిన శ్రీ వి.ఎ.కె.రంగారావు, చెన్నై గారికి ధన్యవాదాలు.

సప్తగిరి

తిరుమల తిరుపతి దేవస్థానముల సచిత్ర మాసపత్రిక

సంపుటి : 46 అక్టోబరు, 2015 సంచిక : 5

వేంకటాద్రిసమం స్థానం బ్రహ్మాండే నాస్తి కించన ।
వేంకటేశసమో దేవో న భూతో న భవిష్యతి ॥



హరినామమే ఆనందకరం

గౌరవ సంపాదకుడు :
డా॥ డి. సాంబశివరావు, ఐ.ఏ.ఎస్.,
కార్యనిర్వహణాధికారి, తి.తి.దేవస్థానములు.

ప్రచురణకర్త-ప్రధాన సంపాదకుడు :
డా॥ సి.శైలకుమార్

సంపాదకుడు : డా॥ కె.రాధారమణ
ఉప సంపాదకురాలు : డా॥ అల్లాడి సంధ్య
ముద్రాపకురాలు : యమ్.గౌతమి, యమ్.బి.ఎ.,
ఉప కార్యనిర్వహణాధికారి,
(ప్రచురణలు & ముద్రణాలయం)
ప్రెస్ మేనేజరు, తి.తి.దే., తిరుపతి
డి.టి.పి. : ప్రధాన సంపాదకులవారి కార్యాలయం, తి.తి.దే., తిరుపతి
వర్ణ చిత్ర పుటలు : పి.శివప్రసాద్

వివరాలకు :
ప్రధాన సంపాదకుడు,
సప్తగిరి, తి.తి.దేవస్థానములు,
తిరుపతి - 517 507.
ఫోను : 0877-2264543, 2264359

సప్తగిరి మాస పత్రిక

విడి ప్రతి : రూ. 5/-
సం॥ చందా : రూ. 60/-
జీవిత చందా : రూ.500/-
విదేశాలకు సం॥చందా : రూ. 850/-

website : www.tirumala.org, www.tirupati.org

24 గంటలు పనిచేసే
తిరుమల తిరుపతి దేవస్థానముల
కాల్ సెంటర్ ఫోన్ నెం.
0877 - 2277777, 2233333

ఈ సంచికలోని రచయితలఅభిప్రాయాలు వ్యక్తిగతమైనవి. ప్రధానసంపాదకుడుగాని, తిరుమల తిరుపతి దేవస్థానంగాని వాటికి బాధ్యత వహించరు.

ముఖచిత్రం : హంసవాహనంపై తిరుమల శ్రీవారు (15-10-2015 రాత్రి)
చివరిపుట : సరస్వతీదేవి అలంకారంలో తిరుచానూరు అమ్మవారు

లోపల పుటలలో పొందుపరచిన తిరుమల ఆలయ వివరాలను తి.తి.దే. ప్రచురించిన "హరికొలువు" గ్రంథం నుంచి స్వీకరించాము. రచయిత శ్రీ జూలకంటి బాలసుబ్రహ్మణ్యం.

సంపాదకీయం

నవరాత్రి బ్రహ్మోత్సవం

కట్టెదుర వైకుంఠము కాణాచయిన కొండ!

తెట్టెలాయ మహిమలే తిరుమలకొండ!!

ప్రపంచ ప్రసిద్ధమైన పుణ్యక్షేత్రం తిరుమల. ఇది కలియుగ వైకుంఠంగా ప్రఖ్యాతి వహించింది. తిరుమల కొండపై స్వయంభువుగా వెలసి అర్చనలందుకుంటున్న శ్రీ వేంకటేశ్వరునికి ఈ ఏడాది సాలకట్ల బ్రహ్మోత్సవంతోపాటు మరొక బ్రహ్మోత్సవం కూడా జరుగనుంది. నిత్యకల్యాణ నిలయుడైన శ్రీనివాసునికి జరిగే వేడుకలు లెక్కకు మిక్కిలి అయినా బ్రహ్మోత్సవానికి అధిక ప్రాముఖ్యం ఉంది. చారిత్రకంగా పరిశీలిస్తే ప్రతినెల ఒక బ్రహ్మోత్సవం జరిగేదని శాసనాలవల్ల తెలుస్తున్నది. ఇంచుమించు స్వామివారికి ఏడాదిలో పదకొండు బ్రహ్మోత్సవాలు జరిగేవి. సామాన్యులనుండి శ్రీమంతులవరకు అందరూ ఈ ఉత్సవాలలో పాల్గొని చరితార్థులయ్యారు. శ్రీనివాసుని అవతార దినోత్సవాలను బ్రహ్మదేవుడు లోకకల్యాణార్థం నిర్వహించాడు. ఆనాటినుండి బ్రహ్మ నిర్వహించిన ఈ ఉత్సవాలు నేటివరకు "బ్రహ్మోత్సవాలు" పేరుతో నిరాటంకంగా వైభవంగా జరుగుతూ ఎప్పటికప్పుడు నిత్యనూతనంగా విరాజిల్లుతున్నాయి.

శ్రీ వేంకటేశ్వరస్వామి మాహాత్మ్యంవల్ల తిరుమల క్షేత్రంలో ఎప్పుడూ నిత్యకల్యాణం పచ్చతోరణమే. ఈ సంవత్సరంలో అధికమాసం వచ్చినందువల్ల వార్షిక బ్రహ్మోత్సవంతోపాటు నవరాత్రి బ్రహ్మోత్సవాలు కూడ వచ్చాయి. ఈ నవరాత్రి బ్రహ్మోత్సవంలో శ్రీస్వామివారు సర్వాలంకారభూషితుడై దేవేరులతో వివిధ వాహనాలపై ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇస్తారు. భక్తులు మౌనంగా మనసులోనే ప్రార్థిస్తారు. మనోనేత్రంతో స్వామిని సందర్శిస్తారు.

శ్రీనివాసప్రభువు కోరినవారి కల్పతరువు. మనోరథసిద్ధి ప్రసాదించే దైవం. తన్మయించి స్తుతించే వారికి ఆనందరూపం. అటువంటి స్వామివారి హృదయంలో వ్యూహలక్ష్మి పేరుతో మహాలక్ష్మి వెలసివుంది. అందుకే ఆయన శ్రీనివాసుడయ్యాడు. కాబట్టి తిరుమలలో స్వామివారికి ఏ అర్చన జరిగినా ఆ వెనువెంటనే హృదయలక్ష్మికి అర్చన జరుగుతుంది. ఇది తిరుమలక్షేత్రంలో ఉన్న సంప్రదాయం. శరన్నవరాత్రులలో స్వామివారు అమ్మవారు అభిన్నులై ఒక్కరుగా నిల్చిఉన్న వేంకటాచలక్షేత్రంలో నవరాత్రి బ్రహ్మోత్సవాలను దర్శిస్తే అటు స్వామివారిని ఇటు అమ్మవారిని అర్చించిన ఫలాన్ని పొందగల్గుతాం. క్షేత్రపవిత్రతకు ఏమాత్రం భంగం కలుగని రీతిలో త్రికరణశుద్ధిగా ఈ క్షేత్రసంప్రదాయాలు పాటించుదాం. పరంధామునికి జరిగే బ్రహ్మోత్సవాలలో పవిత్రంగా పాలుపంచుకుందాం. నిత్యకల్యాణచక్రవర్తి అయిన సప్తగిరీశుని సంపూర్ణ అనుగ్రహానికి పాత్రులమవుదాం.

వినా వేంకటేశం న నాథో న నాథః।


సదా వేంకటేశం స్మరామి స్మరామి ॥

శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవం

ఆచార్య వేదాన్తం శ్రీవిష్ణుభట్టాచార్యులు, 9490741414

స బ్రహ్మ స శివస్సేంద్రః।
ఆనందో బ్రహ్మేతి వ్యజనాత్ ॥

స్వామివారు ఆనందస్వరూపుడు. ఆయన విమానానికి ఆనందనిలయ విమానమని పేరు. ఆయనకు ప్రతినిత్యం వైఖానసఆగమశాస్త్ర ప్రకారం నిత్యార్చనలు జరుగుతున్నాయి. పూర్వం బ్రహ్మ ఆయనకు ఉత్సవం జరిపించాడని, అందుకే దానికి బ్రహ్మోత్సవమని పేరేర్పడినదని విజ్ఞులభావన. ఈ మహోత్సవం శాస్త్రోక్తంగా కాక వైఖానస ఆగమశాస్త్ర ప్రకారం జరుగుతుంది. ప్రతి సంవత్సరం కన్యామాసంలో రవి ప్రవేశించిన తరువాత వచ్చే శ్రవణనక్షత్రానికి అవభృథమని నిర్ణయించి, దానికి పూర్వం తొమ్మిదిరోజులు బ్రహ్మోత్సవం చేయటం పరిపాటి అయింది.




జ్ఞానప్రదాత



తిరుమలలో శ్రీస్వామి పుష్కరిణికి వాయవ్యమూలంలో శ్రీవరాహస్వామి ఆలయం ఉంది. శ్రీమహావిష్ణువు ఆదివరాహస్వామిగా అవతరించి భూదేవిని రక్షించి ఇక్కడే నిలిచాడు.

మరికొంత కాలానికి శ్రీనివాసుడు వైకుంఠం నుండి ఇక్కడకు వచ్చి తాను ఉండటానికి శ్రీవరాహ స్వామివారిని నూరుఅడుగుల స్థలాన్ని దానంగా అడిగాడు. ప్రథమ దర్శనం, ప్రథమ పూజ, ప్రథమ నైవేద్యం అనే నియమ ఒప్పందంతో దానపత్రం రాసిచ్చి నూరు అడుగుల స్థలాన్ని దానంగా పొందాడు. క్షేత్ర సంప్రదాయం ప్రకారం శ్రీవరాహ స్వామిని దర్శించిన తర్వాతే శ్రీనివాసుని దర్శించటం ఫలప్రదం. క్రీ.శ.1380 నాటి శాసనంలో శ్రీవరాహస్వామిని వరాహ నాయనార్‌గా పేర్కొన్నారు. ఈ వరాహస్వామికే 'జ్ఞానప్పిరాన్' అంటే "జ్ఞానప్రదాత" అనే పేరు కూడా ఉంది.

అయితే ప్రతి రెండు సంవత్సరాలకు ఒక అధికమాసం వస్తున్నందువలన అధిక బ్రహ్మోత్సవం ఆశ్వయుజ మాసంలో శ్రవణ నక్షత్రాన్ని ప్రధానంగా పెట్టుకొని జరుపుతారు. ఇది ఏనాడు ఎందుకు ఏర్పడిందో చెప్పలేము. కానీ ఒక్కటిమాత్రం మనం గుర్తించవచ్చు. ప్రాంతీయభేదాలనుబట్టి సౌరమానమని చాంద్రమానమని రెండురకాలు. ఆంధ్రదేశమంతటా చాంద్రమానం, తమిళదేశమంతటా సౌరమానం. ఈ రెండింటి ప్రభావం వలన తిరుమలస్వామివారి ఉత్సవాలు కూడా కొన్ని చాంద్రమానంగానూ కొన్ని సౌరమానంగానూ జరపటం మనందరికీ తెలిసిన విషయమే. ఆ ప్రభావం వలన అధికమాసం వచ్చినప్పుడు ఆ సమయం వృథాకాకుండా బ్రహ్మోత్సవానికే వెచ్చించి అధికబ్రహ్మోత్సవమని చేయటం సంప్రదాయమై ఉండవచ్చు. అసలు బ్రహ్మోత్సవ అంతరార్థమేమిటో పరిశీలిద్దాం.



బ్రహ్మోత్సవంలో ప్రధానంగా అంకురార్పణ, ధ్వజారోహణ, హోమం, స్నపనం, వాహనసేవలు, ఆస్థానం, అవభృథం అనే అంశాలు ఉన్నాయి. ఇవి వైదికకాలంనాటి యజ్ఞానికి ప్రతీకలు. దేశ సంప్రదాయాలు మారుతున్నరీత్యా యజ్ఞాలు ఆచరించటం కష్టతరం. వాటికి ప్రతినిధులుగా ఆలయాలు ఆవిర్భవించాయి. అందుకే "యజ్ఞో వై విష్ణుః విష్ణుర్యజ్ఞః" అనే ప్రమాణాలతో ఆయనను యజ్ఞపురుషుడిగా భావించి యజ్ఞంతో యజ్ఞపురుషుణ్ణి ఏవిధంగా సేవిస్తారో అదేవిధంగా ఆలయంలో విష్ణువును యజ్ఞానికి ప్రతిరూపాలైన కర్మలద్వారా సేవించడం జరుగుతుంది.

యజ్ఞము - ఆలయము

వైదికకాలంలో ప్రతినిత్యం పంచమహాయజ్ఞాలు ఆచరించేవారు. ఈనాడు అదే సంప్రదాయంతో ఆలయంలో పంచబేర అర్చన జరుగుతుంది. గార్హపత్యాగ్నినుండి మిగిలిన అగ్నులకు అగ్నిని పంపితే ధృవమూర్తినుండి కౌతుకాది బింబాలకు శక్తి పంపబడుతుంది. విశేషకాలంలో విశేష యాగాలకు బదులు విశేషపూజలు, సంవత్సరానికి ఒకసారి జరిపే సోమయాగానికి బదులు కాలోత్సవమని జరుపడం పరిపాటి అయినది. అంటే వైదికక్రియలతో సమానమైనవి ఆలయక్రియలన్నమాట.

ఉత్సవము - వైశిష్ట్యము

ఉత్సవం విశేషపూజలన్నింటికంటే ఒకప్రాధాన్యతను సంతరించుకొన్నది. ఇందు బ్రహ్మ ఇంద్ర అగ్ని యమ, నిఋతి వరుణ, వాయు కుబేర ఈశాన ఆలయాది దేవతలు సపరివార సాంగముగా ఆహ్వానింపబడుతారు.

శంఖనిధి - పద్మనిధి

మహాద్వారానికి ఇరుప్రక్కల ద్వారపాలకులవలె సుమారు రెండడుగుల ఎత్తు పంచలోహ విగ్రహాలు ఉన్నాయి. వీరు శ్రీ వేంకటేశ్వరస్వామివారి సంపదలను, నవనిధులను రక్షించే దేవతలు. ఇందులో ఎడమవైపున అంటే దక్షిణదిక్కున ఉన్న రక్షక దేవత, రెండు చేతుల్లోను రెండు శంఖాలు ధరించి ఉంటాడు. ఈయన పేరు 'శంఖనిధి'. ఇలాగే కుడివైపున అంటే ఉత్తరదిక్కున ఉన్న రక్షకదేవత చేతుల్లో రెండు పద్మాలు ధరింపబడి ఉంటాయి. ఈయన పేరు 'పద్మనిధి'. ఈ నిధిదేవతల పాదాలవద్ద ఆరంగుళాల పరిమాణంగల రాజవిగ్రహం నమస్కార భంగిమలో నిల్చొని వున్న ఈ విగ్రహం విజయనగర రాజైన అచ్యుతదేవరాయులది. బహుశా అచ్యుతరాయులే ఈ నిధిదేవతామూర్తులను ప్రతిష్ఠించి ఉండవచ్చు.



అంతేకాక వీరికి ప్రతినిత్యం ఉత్సవం పూర్తిఅయ్యేవరకు పుష్పం తోయం బలి ఉదకం సమర్పిస్తారు. స్వర్గలోక దేవతలందరినీ కూడా ఉత్సవసమయానికి ఆహ్వానించడానికి గరుడుని స్తోత్ర గద్య పద్య వాద్యాలతో ఆకాశంలోకి పంపుతారు. వీరందరినీ ఆహ్వానించి వారి సమక్షంలో ఉత్సవం బ్రహ్మాండంగా జరుపుతారు.

అంకురార్పణం

"ఓషధీభ్యో అన్నం" అన్న శ్రుతి ననుసరించి ఓషధులనుంచి అన్నం ఆవిర్భవించింది. అందుకే ధాన్యాలను తీసుకువచ్చి మంత్రతంత్రాలతో వాటిని పూజిస్తారు. పాలికాదులలో ఉంచి పోషణజరిపి కార్యాంతమందు వాటిని జలమధ్యంలో ఉంచుతారు. ఇవి ఎంత అభివృద్ధి చెందితే అంత ఫలితమన్నమాట. ప్రతికార్యానికి ముందు దీనిని ఆచరిస్తారు.



ఆలయాధిపతి చిహ్నాన్ని వస్త్రంపై గీసి అందు ఆ అధిపతిని ఆహ్వానించి దేవతలను రప్పించడానికి దేవలోకానికి మంత్రతంత్రాలతో సుముహూర్తంలో ధ్వజారోహణ కావిస్తారు. ఇది దేవతలందరినీ ఉత్సవానికి ఆహ్వానించుట. ఈ ధ్వజారోహణం నవరాత్రి బ్రహ్మోత్సవాలలో ఆచరించరు.

తులాదండం



ప్రతిమామండపానికి దక్షిణ దిక్కున రంగనాయకమండప ముందు భాగాన తులాదండం ఏర్పాటు చేయబడింది. అంతకు ముందు ఇది లోపల హుండీకి సమీపంలో ఉండేది. శ్రీవేంకటేశ్వరస్వామి అనుగ్రహంతో సంతానం కలిగిన వాళ్ళు తమబిడ్డల బరువుకు సరి సమానంగా ధనం, కలకండ, బెల్లం, కర్పూరం ఇలా మొక్కు ప్రకారం ద్రవ్యాల్ని తులాభారంగా శ్రీ స్వామివారికి సమర్పిస్తారు. ఈ త్రాసు ఇటీవలనే ఈ మండపంలోకి మార్చబడింది. భక్తుల భక్తితత్పరతను కొంతలో కొంతవరకైనా కొలిచి చూపిస్తూ తద్వారా శ్రీనివాసుని అనుగ్రహాన్ని దయను ఈ తులాదండం ప్రస్ఫుటం చేస్తుంది.

హోమం

ఆహ్వానింపబడిన దేవతల తృప్తికొరకు హోమం ఆచరింపబడుతుంది. నేతిని సంస్కరించి ప్రతిదేవత నామంతో, మూడుకాలాలలో హోమంచేసి చివరకు హోమశక్తిని కుంభంద్వారా మూలబింబంలోనికి చొప్పిస్తారు. అగ్నికి అశుచి అంటదు. అగ్ని అన్నివేళలా పవిత్రమైనది. దేవతలు ఎల్లప్పుడూ పవిత్రులే. అందుకే హోమక్రియ ఒక విశిష్టతను సంతరించుకొన్నది అని చెప్పవచ్చు.

వాహనసేవలు

స్వామివారిని భక్తులు దర్శించడానికి వీలుగా వివిధరకాలైన వాహనాలలో ఊరేగించవచ్చు. తొమ్మిది దినములుకానీ, ఏడు దినములుగానీ, ఐదు దినములుగానీ, మూడు దినములుగానీ, ఒకదినముగానీ ఈవిధంగా జరుపవచ్చు. ఛత్రచామరాలు మొదలైన రాజోపచారములతో వివిధరకాలైన వాయిద్యాలతో దేవుని ఊరేగించటం పరిపాటి.

ఆస్థానం

వాహనసేవ అయిన వెంటనే ప్రాతఃకాలంలో సాయంసమయంలో స్వామివారికి శ్రమను తగ్గించడానికి ఆస్థానం జరుగుతుంది. ఉపచారములు జరిపి అర్ఘ్యపాద్యాదులు ఇచ్చి విశేష నివేదనలు జరుపుతారు.

అవభృథం



యజ్ఞాంతంలో యజమానుని మంత్ర జలాలతో అభిషేకించటం ముఖ్యాంశం. అదే విధంగా స్వామివారికి ఉత్సవం చివరిరోజు అవభృథస్నానం జరిపించి సుదర్శన చక్రాన్ని పుష్కరిణిలో నిమజ్జన చేస్తారు. ఆసమయంలో జనులుస్నానమాడిన విశేషపుణ్యం లభిస్తుందని ఆయా ఆగమసంహితలు చెబుతున్నవి. ఇది పూర్తిగా యజ్ఞప్రక్రియకు ప్రతిరూపమే. ఈక్రియలన్నీ అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు జగజ్జేగీయమానుడు అయిన శ్రీ భూ సహిత మలయప్పస్వామికి విశేష అలంకారములతో పెద్దశేషవాహనం నుండి తిరుచ్చి ఉత్సవం వరకు ప్రతి సంవత్సరం నిర్ణయింపబడిన విధంగా వాహనసేవలు జరుగుతాయి.

ఉత్సవక్రియలన్నీ దాదాపుగా యజ్ఞక్రియలతో పోలి ఉంటాయి. యజ్ఞపురుషుడైన విష్ణువును యజ్ఞక్రియలతో అర్చించటం విశేషమేగదా! అందుకే అన్ని ఉత్సవాలలోనూ బ్రహ్మోత్సవాన్ని ఒక వినూత్న ప్రక్రియగా అభివర్ణించవచ్చు. ఒక యజ్ఞంగా భావించవచ్చు.

రాజా తోడరమల్లు



తిరుమలరాయ మండపంలోనే వాయవ్యమూలన నాలుగుస్తంభాలమధ్య సరిగ్గా ధ్వజస్తంభ మండపానికి సుమారు పది అడుగుల దూరంలో దక్షిణంగా శ్రీస్వామివారికి అభిముఖంగా నమస్కరిస్తూ ఉన్న భంగిమలో ముగ్గురి భక్తుల నిలువెత్తురాగి విగ్రహాలు మనకు కనిపిస్తాయి. ఈ విగ్రహాల భుజాలపై పేర్లు కూడా ఉన్నాయి. ఒకరిపేరు లాలాఖేమరాము. పక్కన అతని తల్లి మాతా మోహనాదేవి. ఆ పక్కన ఆయన భార్య పితాబీబీ. తలపాగా ధరించివున్న లాలాఖేమరాము క్షత్రియుడు. ఇతనినే రాజాతోడరమల్లు అని పిలుస్తారు. ఈయన ఆర్కాటు నవాబైన సాదతుల్లాఖాన్ కొలువులో అతని ప్రతినిధిగా కర్ణాటకప్రాంతాన్నంతటిని పర్యవేక్షించిన ప్రధానాధికారి.

శ్రీనివాసుని 'అంతర్యామి' తత్త్వం

ఆచార్య హెచ్.ఎస్.బ్రహ్మానంద, 9441063011

పరమాత్మ పర, వ్యూహ, విభవ, అర్చావతార రూపాలతో తన ఉనికిని చాటుతూ ఉంటాడని శాస్త్రాలు చెబుతున్నాయి. వైకుంఠంలో శ్రీలక్ష్మీదేవితో విష్వక్సేనాది దివ్యసూరులతో స్వామి శాశ్వతంగా ప్రకాశిస్తూ ఉంటాడు. అది వారి శాశ్వతమైన నివాసం. తత్త్వమూ, రూపమూ కూడా అదే.



ఉపాసనకు యోగ్యమైనది 'వ్యూహం'. (సంకర్షణ, వాసుదేవాది వ్యూహాలను శాస్త్రాలు చెప్పాయి). హిరణ్యకశిపుని సంహరించిన 'నరసింహ' రూపం కూడా ఒక వ్యూహమే. 'నృసింహ' తత్త్వం ఉపాసకులకు తప్ప మరొకరికి అర్థం కాదు. తరిగొండ వెంగమాంబ ఉపాసించినది, అన్నమాచార్యులు నిరంతరం ధ్యానించిందీ నృసింహతత్త్వాన్నే.

శ్రీరామకృష్ణాది అవతారాలు, విభవ రూపాలు, మాయాలీలా మానుష రూపాలుగా స్వామి అవతరించి దుష్టశిక్షణ, శిష్టరక్షణ చేసి తన దివ్యవైభవాన్ని నిరూపించాడు. ఏ రూపాలను





అద్దాల మండపం



ప్రతిమా మండపానికి ఉత్తరం వైపు పన్నెండు అడుగుల దూరంలో ఉన్న విశాలమైన మండపాన్ని అద్దాల మండపమని, అయినామహల్ అని అంటారు. హిందీలో 'అయినా' అంటే అద్దమని అర్థం. ఈ మండపంలో ఊయలలో కొలువై ఊగుతున్న శ్రీస్వామివారి రూపం, అద్దాల్లో అన్నివైపులా ప్రతిబింబించి శ్రీ వేంకటేశ్వర స్వామివారి సర్వ వ్యాపకత్వం ద్యోతకమౌతూ ఉంటుంది. ఈ అద్దాలమండపంలో శ్రీస్వామివారికి మధ్యాహ్నం డోలోత్సవం జరుగుతుంది. ఈ డోలోత్సవం క్రీ.శ. 1831 నాటికే జరుగుతుండేదని దాఖలాలు ఉన్నాయి.



మానవులు అనుకరించలేరో ఆ దివ్యస్వరూపాలలోనిది "వైభవం". శ్రీనివాసుని తత్త్వం ఒక్కడి నుంచి మొదలవుతుంది. ఆయన ఆరాధన కృష్ణ, రామ స్వరూపంగానే జరుగుతోంది. సుప్రభాతాది అన్ని సేవలలోనూ, పద్మావతి పరిణయంలోనూ ఈ వైభవం స్పష్టమవుతుంది.

'అర్చాస్వరూపం' విగ్రహరూపంలో మనకు లభించిన శ్రీహరి బాహ్యప్రతిమ. మరి ఈ యుగంలో శ్రీహరి ఉనికిని మనం ఎలా గుర్తించాలి. విగ్రహరూపంలో అర్చిస్తాము. ఉనికిని గుర్తించటానికి ఇది చాలదు. ఆయన పూర్వ అవతారాలలోలాగా ఆయుధాలు ధరించి దుష్టశిక్షణ చేసింది లేదు. ఉన్న చక్రాయుధాన్నీ తొండమానునికి ఇచ్చిన స్వామివారు ఆయుధాలను సంకేతాలుగా ధరించి తన విష్ణు స్వరూపాన్ని గుర్తు చేస్తున్నారు తప్ప – వారి అసలు తత్త్వం అంతర్యామిత్వమే.

అంతర్యామి అనే మాట చాలా గమ్మత్తయినది. లోపల ఉండేవారు అని అందరికీ చప్పున స్ఫురించే అర్థం. కాని నిజానికి 'అంతస్థుడు' అంటే లోన ఉన్న వాడని అర్థం. మరి 'యామి' శబ్దానికి అర్థం ఏమిటి?

విష్ణు సహస్రనామాలలో 'నియమోయమః' అని స్వామి నామాలు చెప్పడం గమనిస్తే – ఆయన 'నియమిస్తాడు' – 'నియంత్రిస్తాడు' అనే అర్థాలను గుర్తించగలము. కలియుగం పాపానికి నిలయం. ధర్మాన్ని అధర్మం జయించటమే కలియుగమని పురాణాలు ఘోషిస్తున్నాయి. పాపం – అధర్మం మనిషి 'లోభ' గుణం నుంచి పుడుతున్నాయి. మనుష్యుల్ని దానకాములుగా మార్చటం ఒకటే దీని పరిష్కారం. అందుకే శ్రీవారు తాను ఏవిధంగా భక్తుల్ని ఆకర్షిస్తారో వ్యూహలక్ష్మికి ఇలా చెబుతాడు.

"లక్ష్మీ! నీవు చెబుతున్నది నిజం. కలియుగంలో పుట్టిన నరులు లోభులుగానే ఉంటారు. కాని దీనికి ఒక యుక్తి లేకపోలేదు.

శ్రీతీర్థం

శ్రీవారి ప్రధాన వంటశాలకు పక్కన ఉన్న బావిని బంగారుబావి అంటారు. ఈ బంగారు బావికే 'శ్రీతీర్థమని, సుందరస్వామిబావి' అని కూడా పేర్లు ఉన్నాయి. శ్రీవేంకటేశ్వరుడు శ్రీవైకుంఠం నుండి వచ్చి వేంకటాచల క్షేత్రంలో సంచరిస్తూ ఉన్న సమయంలో శ్రీవారి వంటకోసం శ్రీమహాలక్ష్మి ఒక తీర్థాన్ని ఏర్పరిచింది. అదే 'శ్రీతీర్థం' అని, 'లక్ష్మీతీర్థం' అని పేరు పొందింది. తొండమాన్ చక్రవర్తి శ్రీతీర్థాన్ని ఉద్ధరించి బంగారు రేకులు తాపించినాడు. అప్పటినుంచి 'బంగారుబావి' అని పేరు పొందింది. ఈ బంగారుబావిలోని పవిత్ర జలాలు శ్రీవారి అభిషేక అర్చనలోను, శ్రీవారి వంటశాలలో పచనాది కార్యక్రమాల్లోను వినియోగింపబడుతున్నాయి.



ఈ జనులు పాపాలు చేస్తారు. రోగాది బాధలు అనుభవిస్తారు. ఆ సమయంలో నన్ను తలుచుకొంటారు. అప్పుడు నేను వారికి స్వప్నంలోనూ, ఆవేశంలోనూ (పూనకం) ప్రత్యక్షమై వారి సంపదను అనుసరించి ముడుపులెత్తిస్తాను. దానికై వారి అలసత్వం కారణంగా మాటిమాటికి వాయిదాలు వేస్తూ పోవటంవల్ల దానిపై వడ్డీ పెరుగనిస్తాను. ప్రతి సంవత్సరం వారిని ఇలా దండిస్తూ ఈ వేంకటాద్రికి తీసుకువచ్చి, వారిచ్చే కానుకలను పరీక్షించి, పుణ్యపాపవిత్తాలను వేరుచేసి సుజనులకు, దుర్జనులకు వారివారికి ఏది చెందాలో దాన్ని పంచిపెడతాను. ఇలా చేయకపోతే కలిపురుషుడు మరింత విజృంభించి సకలధర్మాలను నాశనంచేస్తాడు. రౌరవాది నరకకూపంలో తోస్తాడు. కాబట్టి నా అంశతో పుట్టిన ఈ జీవులను కలికాలంలో ఇలా రక్షించడానికే నేను వేంకటాద్రిలో నిలిచాను".



ప్రహ్లాద చరిత్రలో హిరణ్యకశిపునికి శ్రీహరి కనిపించలేదు. శ్రీహరిని చంపాలి అదే అతని కోరిక. చివరికి స్వామి తనకుతానుగా ప్రత్యక్షమయితే తప్ప అతని కోర్కెతీరలేదు. అంచేత వైరభావంతో స్వామివారిని తిడుతూ హిరణ్యకశిపుడు నిరంతరద్వేషంలో మునిగినా కూడా స్వామివారే అతడిని ఆ బంధం నుండి విముక్తి చేశారు. అందుకే అతడిని సంహరించిన తరువాత అతణ్ణి కరుణాకటాక్షంతో చూశాడని వ్యాసమహర్షి భాగవతంలో ప్రత్యేకంగా చెప్పారు. మనందరి కోరికలు అంతే. ఇలా కోరికల వలయాలలో నిరంతర కార్యకలాపంతో మనిషి పొందే 'అలసట'– దాన్ని ఎవరు తొలగించగలరు! ఎవరు ఆశకల్గించారో వారే తీర్చగలరు.

గజేంద్రుడికి ఆ కొలనులోకి దిగమని సంకల్పం 'సాక్షీ' భూతంగా కల్గించినవాడు ఆ మహావిష్ణువే. లేకపోతే ఆయనే వచ్చి ఆ బంధం నుంచి గజరాజును విడిపించే దాకా మొసలి నుండి గజరాజు బయటపడలేక పోయాడు కదా! అలసిసొలసి పోవటం మనిషి చివరి మజిలీ. అన్నమయ్య కూడా కడకు "అలసితి...సొలసితి" అంటూ ప్రాధేయపడ్డాడు. అప్పుడే శ్రీవారు కరుణిస్తారు. అన్ని పురాణకథల సారాంశము ఇదే.

నిరంతర 'చింత' మనిషిని ఎప్పుడూ కుంగతీస్తూ ఉంటుంది. ఉన్నా చింతే, లేకపోయినా చింతే. మైల– మడుగులు (శుచి అశుచిత్వాలు) కూడా నిజానికి ద్వంద్వంలో మనిషి ఇంకా ఉన్నాడనటానికి నిదర్శనలే. నేను 'మడిలో' ఉన్నాను – అని ఎవడైనా అనుకుంటే

భూతీర్థం

అద్దాలమండపానికి కొద్దిగా ఉత్తరం వైపున పూలబావి ఉంది. ఇదే భూతీర్థంగా కూడా పిలువబడుతున్నది. పూర్వం ఈ క్షేత్రంలో భూదేవిచేత ఏర్పరచబడిన ఈ తీర్థం కాలాంతరంలో నిక్షిప్తమైపోగా అనంతరకాలంలో శ్రీనివాసుని ఆనతిపై రంగదాసు (తొండమానుడి పూర్వజన్మ) అనే భక్తుడు ఒక బావిని తవ్వగా ఈ భూతీర్థం మళ్ళీ వెలుగులోకి వచ్చింది. ఈ పూలబావి పూర్వం మెట్లు ఉన్న దిగుడుబావిగా ఉండేది. తొండమాన్ చక్రవర్తి తర్వాతి కాలంలో చుట్టూ రాతిగోడతో ఈ బావిని గుండ్రమైన చేదురుబావిగా పునర్నిర్మింపజేశాడు. ఈ బావిలో భూదేవిని పతిష్ఠించారని, తీర్థాధిపతిగా శ్రీనివాసునికి అర్చనా నివేదనలు జరిగేట్లు ఏర్పాటు చేశారని, స్వామివారి నిర్మాల్యం భూదేవికోసం ఈ బావిలో వేసేవారని శ్రీవేంకటాచల ఇతిహాసమాల తెలుపుతున్నది. శ్రీస్వామివారికి సమర్పించిన తులసి, పుష్పం, పూలమాలల్ని ఈక్షేత్రంలో ఎవరికీ ప్రసాదంగా ఇచ్చే సంప్రదాయం లేదు. అందువల్ల ఆ పవిత్ర నిర్మాల్యాన్ని మరెవరూ ఉపయోగించకుండా ఈ పూలబావిలో వేస్తారు.

కూడా తప్పే. నిజానికి దైవం సమీపంలో శుభాశుభాల లాగానే మైల – మడి అన్నవి కూడా ఉండవు. సదా ఆ సన్నిధి పవిత్రమే. ఉచ్చనీచాలు పరిగణన ద్వారా మనిషి ఎలా అధఃపతన స్థాయికి పడిపోతాడో అలాగే ఇవి కూడా మనిషిని చింతాసక్తుడిగా చేస్తాయి. 'చింతన' (స్మరణ) వల్ల 'చింత' పోతుంది. భగవంతుని స్మరణవల్ల 'చింతాసక్తి' పోవాలి తప్ప మరోమార్గం లేదు. ఆ స్మరణ చేసే బుద్ధిని కూడా శ్రీనివాసుడే ఇవ్వాలి. స్వామి! ప్రత్యక్షంగా నీవు ఎన్నోసార్లు అదను చూసి అలా ఇలాఅని చెప్పలేనివిధంగా నన్ను కాపాడావు. స్వామి! లేకపోతే ఈ భవబంధాలతాకిడికి నేను ఏమైపోయేవాడినో! అని అన్నమయ్య శ్రీవారి 'అంతర్యామిత్వ' లక్షణాన్ని అద్భుతంగా వివరించారు.



ప్రపంచమంతటా 'ధర్మ' స్ఫూర్తిని, అధర్మభీతిని కల్గిస్తూ శ్రీనివాసుడే ధర్మప్రచారం చేస్తున్నాడు. పాత్రాపాత్ర వివేచన కల్గిస్తున్నాడు. లోభులను, పాపులను దానకాములుగా చేసి వారి ధర్మాన్ని విచక్షణతో వినియోగిస్తూ ఉన్న 'పరమహంస' శ్రీనివాసుడు. పాపుల ధనాన్ని అజ్ఞానులకు ఇచ్చి, పుణ్యాత్ములిచ్చిన స్వల్పమైన ధనంతో వైభవంగా ప్రకాశిస్తున్న శ్రీవారి తత్త్వం 'అంతర్యామిత్వమే'.

మహాభారతంలో రెండు అద్భుత విషయాలను వ్యాసమహర్షి చెప్పిఉన్నారు.

మన్యతే పాపకం కృత్వా -
నకశ్చిద్వేత్తి మామితి
విదంతి చైనం దేవాశ్చ -
యశ్చైవాంతర పూరుష :

మనుష్యులు పాపం చేస్తూ తమను ఎవరు చూడటంలేదు అనుకొంటారు. కాని ఇది చాలా తప్పు. దేవతలు, అంతర్గతుడైన పరమాత్మ మనుష్యుల పుణ్యపాపాలను గమనిస్తూనే ఉంటారు.

మరి భగవంతుడే మనిషిచేత పాపాలు చేయిస్తున్నాడని అర్థం చెప్పవచ్చా అన్న సందేహమూ కలగడానికి అవకాశం ఉంది. మనిషి ప్రారబ్ధమయిన సంస్కార వశంగానే పాపాలు చేస్తాడు. ఇలాంటి సమయంలో స్వామి మౌనం వహిస్తాడు. (సాక్షి) కాలం, కర్మం వీటికి కారణాలు. దైవం మనిషిని బాగు చేయటానికీ మంచిబుద్ధి పుట్టిస్తుందని కూడా మహర్షి చెప్పాడు.

రంగమండపం



అద్దాలమండపానికి ఎదురుగా కృష్ణరాయమండపానికి దక్షిణంవైపు ఎత్తైన శిలావేదికపై నిర్మింపబడిన విశాలమైన మండపమే రంగనాయక మండపం లేదా రంగమండపం. ఈ చిన్న మందిరంలో రంగనాథుడు కొంతకాలం కొలువై వుండి పూజలు చేయించుకున్నాడు. క్రీ.శ.1320–1360 సంవత్సరాలమధ్య మహమ్మదీయ దండయాత్రలవల్ల శ్రీరంగ క్షేత్రంలోని శ్రీరంగనాయకుల ఉత్సవమూర్తులను తిరుమలకు చేర్చి, ఈ మండపంలో నెలకొల్పి రక్షిస్తూ నిత్యపూజ నివేదనలు చేశారట. శ్రీ రంగనాథుడు తిరుమలలో ఈ మండపంలో ఉన్నప్పుడు ధనుర్మాసంలో తిరుప్పావై పఠనం; ఉత్సవాల్లో, సేవల్లో ద్రావిడ దివ్యప్రబంధ పారాయణం వంటివి తిరుమల స్వామివారి సన్నిధిలో ప్రవేశపెట్టబడినాయి.



ఆంతర్యామిగా శ్రీకృష్ణుడు పాండవులకు కోరినప్పుడు నిరంతరంగా సదుపదేశంచేసి వారిని కాపాడాడు. ఆ రక్షణ లేని కౌరవులు వినాశంపాలు అయ్యారు. ఒక్క ద్యూత సమయంలోనే పాండవులు స్వామివారిని మరచింది. ఫలితం కూడా అనుభవించారు. శ్రీనివాసుడు కూడా కలియుగంలో ధర్మరక్షణ చేయటంలో అనుసరిస్తున్న 'యుక్తి', ధర్మబుద్ధిని ప్రబోధం చేయటమే. శ్రీవేంకటాచల మాహాత్మ్యంలో స్వామివారు చెప్పిన మాటలకు అర్థమిదే.

శ్రీవారికి ఆపద మొక్కులవాడన్న సార్థకబిరుదునామం ఉంది. ఆపదలు వచ్చినప్పుడు శ్రీవారికి మొక్కాలన్న భావన కల్గితే చాలు కష్టాలు తొలగిపోతాయి. ఇలాంటి అనుభవాలను చాలామంది చెబుతారు. ఆ భావన కల్గించేవాడు కూడా స్వామివారే. అన్నమయ్య సంకీర్తనలెన్నో మనకు ఆ జ్ఞానం కలిగిస్తాయి.




ఎంతో సాధనచేస్తే తప్ప స్వామిని 'ఆంతర్యామి' గా గుర్తించలేము. భాగవతులు, పరమయోగులు ఇలా గుర్తిస్తారని పురాణాలు నిరూపిస్తున్నాయి. వ్యాకరణ, తర్క, మీమాంసాదులన్నీ ఈ సాధనలో పూర్వరంగం. ఉత్తరమీమాంసగా చెప్పబడ్డ వేదాంతమే ఉపనిషత్తుల్లో ప్రతిపాదించబడిన భగవత్ కర్తృత్వ భోక్తృత్వ విషయాన్ని నిరూపిస్తున్నది.

కల్యాణమండపం



సంపంగి ప్రదక్షిణలో దక్షిణంవైపు మార్గంలో దీర్ఘచతురస్రాకారంలో కల్యాణమండపం నిర్మింపబడింది. దీన్నే శ్రీ వెంకటరమణస్వామి కల్యాణమండపం అంటారు. కొన్నాళ్లకిందటి వరకు నిత్యం కల్యాణోత్సవాలు ఈ మండపంలోనే జరిగేవి. ఈ మండపంలో ఉన్న స్తంభాలు ఉగ్రనరసింహస్వామి, త్రివిక్రమ, హయగ్రీవ, సుదర్శన చక్రస్వామి మొదలైన శిల్పాలతో తిరుమలరాయ మండపాన్ని పోలి ఉంటుంది. మునుపు రంగనాయక మండపంలో స్వామివారి కల్యాణోత్సవాలు జరుపబడుతుండేవి. ప్రస్తుతం సంపంగి ప్రదక్షిణంలో ఉన్న ఈ మండపంలో కల్యాణోత్సవాలు జరుగుతున్నాయి. ఈ మండపంలో ఇంకా పవిత్రోత్సవం, పుష్పయాగం, జ్యేష్ఠాభిషేకం మున్నగు సంవత్సరోత్సవాలు కూడా జరుపబడుతున్నాయి.



అహంకారమమకారాలు పూర్తిగా నశించాక తెలుస్తుంది పరమాత్మే ఇదంతా జరుపుతున్నాడని. అప్పుడే మనిషి భగవంతుని శరణు వేడుకొంటాడు, 'ఈ బంధాల్ని నీవే తెంచాలి!' అని.

'నీవే తప్ప నితఃపరంబెఱుగ మన్నింపదగుందీనునిన్'

అన్న గజేంద్రుడి మాటను తలపించే అందమైన మాట అన్నమయ్య కీర్తన పల్లవిలోనే ఉంది – 'ఇంతట నీ శరణు ఇదే జొచ్చితిని' అని, బ్రహ్మసూత్రాలలో చెప్పినట్టు పూర్వమీమాంస పూర్తి అయ్యాకే బ్రహ్మజిజ్ఞాస. ఇంతట – అంటే ఇన్ని విధాలుగా ఆలోచించి, విమర్శించి, తర్కించిన పిదప అని అర్థం. 'ఇదిగో' అంటే (మరో ఆలోచన లేకుండా) సర్వాత్మనా – అని అర్థం. మహాకవుల శబ్దానికి అర్థం నిర్ణయం నీటికొద్దీ తామర. ఎంతతలిస్తే అంత.

మనకూ శ్రీనివాసుని శరణాగతి ఒకటే మార్గం. ఆ 'అంతర్యామిని' వదలకుండా ఉంటే చాలు. ఆ బుద్ధిని ప్రసాదించమని శ్రీవారిని వేడుకొందాం.

తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి

శ్రీ వేంకటేశ్వర సర్వశ్రేయ ట్రస్టు

శ్రీ వేంకటేశ్వరజలనిధి పథకం,
శ్రీ వేంకటేశ్వర సమాచారసాంకేతిక సేవాట్రస్టు,
కల్యాణమస్తు ట్రస్టులను శ్రీ వేంకటేశ్వర
బాలమందిరం ట్రస్టుతో చేర్చి
అన్నిటినీ కలిపి 01-04-2015 నుండి
శ్రీ వేంకటేశ్వర సర్వశ్రేయ ట్రస్టుగా
మార్చారు. భక్తులు, దాతలు గమనించగలరు.

గణాంకాధికారి

ధ్వజ స్తంభం

ఈ ధ్వజస్తంభ మండపం వెండివాకిలి గోపురానికి ముందువైపున తూర్పుభాగంలో నిర్మింపబడి ఉంది. ఈ ధ్వజస్తంభ మండపంలోని శిలాస్తంభాలపై యోగనరసింహస్వామి, హనుమంతుడు, బకాసురవధ, శ్రీనివాస కల్యాణం మొదలైన ఆకృతులు ఎంతో రమణీయంగా మలచబడి ఉన్నాయి. శ్రీవేంకటేశ్వరస్వామివారికి ప్రతిఏటా బ్రహ్మోత్సవంలో తొలినాడు జరిగే ఉత్సవమే ధ్వజారోహణ ఉత్సవం. (అధికమాసం వచ్చిన సంవత్సరంలో నవరాత్రి బ్రహ్మోత్సవాలలో ధ్వజారోహణం, ధ్వజావరోహణం ఉండవు.) ధ్వజం అంటే జెండా. ఆరోహణం అంటే ఎగురవేయడం. ప్రతి బ్రహ్మోత్సవంలోను ఈ బంగారుధ్వజస్తంభంపైన గరుడ పటాన్ని ఎగురవేసి ఆ గరుడుని ద్వారా సర్వలోకాల్లోని దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం జరుగుతుంది.



శ్రీమద్భగవద్గీత

– శ్రీగుండ్లా పుండరీకాక్షరావు, 9701886794



భారతము విశిష్టతను సంతరించుకోవడానికి ప్రధాన కారణం శ్రీమత్ భగవద్గీత. పరమాత్మ దేహంలో నుండి దేహమునంతటిని ప్రకాశింప చేసినట్టే, భగవద్గీత భీష్మ పర్వములో స్థిరమై సంపూర్ణ భారతాన్ని సర్వత్ర ప్రకాశింప చేస్తున్నది.

కురుక్షేత్రములో కౌరవ పాండవులిరువురు ఆయుధాలు ధరించి యుద్ధానికి సిద్ధమైనారు. పాండవపక్షంలో అర్జునుడు అతి ముఖ్యమైన మహాయోధుడు. ధర్మరాజు అర్జునుని పరాక్రమంపై విశ్వాసముంచి యుద్ధం పెట్టుకొన్నాడు. అర్జునుని రథసారథి శ్రీకృష్ణుడు.

అర్జునుడు ఉభయపక్షాలలోని తండ్రులను, తాతలను, గురువులను, మామలను, మేనమామలను, సోదరులను, మిత్రులను చూచి దుఃఖితుడైనాడు. నేను వీరిని చంపి పాపాన్ని మూటగట్టుకోలేను. గురువులను చంపుటకంటే భిక్షమెత్తుకొని జీవించుట మేలు అని ధనుర్బాణములు వదలి కన్నీరు పెట్టుకుంటాడు. అంతట కృష్ణపరమాత్మ జ్ఞానోపదేశం చేసి అజ్ఞానమనే మోహాన్ని పారద్రోలి కర్తవ్యానికి సిద్ధంచేసాడు. కృష్ణపరమాత్మ ఉపదేశించిన జ్ఞానమే భగవద్గీతగా లోకమున ప్రసిద్ధిచెందింది. అర్జునుడు పద్దెనిమిది రోజుల యుద్ధం చేసి విజయాన్ని పొందాడు.

పాండవులు నలభై సంవత్సరాలు రాజ్యపాలన చేశారు. శ్రీకృష్ణపరమాత్మ అవతారం చాలించాడు. తమ దైవమైన కృష్ణపరమాత్మ లేడని గ్రహించిన వారు పరీక్షిత్తుకు పట్టంగట్టి హిమాలయాలకు వెళ్ళి తపస్సులు చేసి తనువులు చాలించారు. కలి ప్రవేశించాడు.

బలి నివేదనం



ధ్వజస్తంభానికి తూర్పున ఆనుకుని ఉన్నదే బలినివేదన పీఠం. ఈ బలిపీఠం రాతితో ఎత్తైన పీఠంగా నిర్మింపబడి ఉంటుంది. శ్రీవేంకటేశ్వర స్వామివారికి ఇతర ప్రధాన పరివార దేవతలకు నివేదన అయిన తర్వాత ఆలయానికి విమాన ప్రదక్షిణ మార్గంలోని అష్టదిక్కుల్లో ఉన్న చిన్నచిన్న బలిపీఠాల్లో ఆ యా దిక్‌దేవతలకు బలిని ఇస్తారు. అంటే అన్నాన్ని మంత్రపూర్వకంగా ఆ యా దిక్కుల దేవతలకు ఆహారంగా సమర్పిస్తారు. అర్చకులు చివరగా వెండివాకిలి బయటకు వచ్చి ఆ మిగిలిన అన్నాన్ని ధ్వజస్తంభం ముందున్న ఎత్తైన బలిపీఠంపై ఆహారంగా సమర్పిస్తారు. ఇలా బలిని వేసిన తర్వాత అర్చకులు శ్రీ స్వామివారి సన్నిధికి వెళ్తారు. అక్కడితో నైవేద్యం పూర్తవుతుంది.

కలిపురుషుడు ధర్మమును అధర్మంగా, న్యాయాన్ని అన్యాయంగా, సత్యాన్ని అసత్యంగా చేయడానికి సిద్ధపడ్డాడు. మానవులను అపమార్గంలో పడవేసి, వారికి కష్టాలను కలిగించటానికి పూనుకున్నాడు.

వ్యాసమహర్షి దివ్యదృష్టితో కలిపురుషుని ప్రవేశాన్ని గమనించి, మానవులను అపమార్గంనుండి ఉద్ధరించుటకు, జ్ఞానతేజమును భారత భాగవతాది గ్రంథముల ద్వారా లోకములో తన శిష్యులచే వ్యాప్తిచేసెను. వ్యాసుని శిష్యులలో వైశంపాయనుడు పరీక్షిత్తు కుమారుడైన జనమేజయునకు భారతమును వినిపించెను. భారతము పద్దెనిమిది పర్వములతో లక్షశ్లోకాలతో కూడింది. ఇందులో ఆరవ పర్వమైన భీష్మపర్వంలో ఇరవై ఐదవ అధ్యాయం నుండి నలభై రెండవ అధ్యాయం వరకు భగవద్గీత విస్తరించిఉంది. భారతంలో "బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే" అని ఉంది. తరువాత భాష్యకారులు ఒక్కొక్క అధ్యాయానికి ఒక్కొక్క పేరు పెట్టారు. ఇలా పేర్లుపెట్టటం వల్ల ఆయా అధ్యాయాలలోని అంశాలను ముందుగా గ్రహించి అందలి విషయాలను సులభంగా గ్రహించుటకు వీలవుతుంది.

చక్కగా గానం చేయుటకు గీత ఉండగా ఇక ఇతర శాస్త్రములెందుకు? గీత స్వయంగా విష్ణుదేవుని ముఖకమలమునుండి ప్రవహించిన అమృతఝురి అన్నారు పెద్దలు.

ఆదిశంకరులు తమ భాష్యంలో "గీతాశాస్త్రం సమస్త వేదార్థసార సంగ్రహభూతమ్" గీతాశాస్త్రము సకల వేదార్థసార సంగ్రహం అన్నారు. భగవద్గీతను కొంచెము (ఒక శ్లోకమైనా) చదివినా, గంగాజలం కొంచెము పానము చేసినా, విష్ణువును పూజించినా లేక నామం పఠించినా యముడు వారిని గురించి ఆలోచించడు. అనగా వారు ముక్తిని పొందుతారు.

మానవజీవితం నిత్యం సమస్యల వలయంలో చిక్కుకొని సతమతమవుతూ ఉంటుంది. వీటినుండి బయట పడుటకు, చక్కని దారిని చూపేది ఒక్క భగవద్గీత మాత్రమే. సర్వమానవాళికి



క్షేత్రపాలకశిల (గుండు)



ధ్వజస్తంభ మండపం ఆవరణలో బలిపీఠానికి ఈశాన్యమూలన బలిపీఠంలాంటి ఆకారంలోనే సుమారు ఒకటిన్నర అడుగుల ఎత్తుగల చిన్న శిలాపీఠం ఉంది. దీన్నే క్షేత్రపాలకశిల అంటారు. తిరుమల పుణ్యక్షేత్రానికి పరిపాలకుడు రుద్రుడు (శివుడు). క్షేత్రపాలకుడైన ఆ రుద్రునికి గుర్తుగా అనాదిగా ఈ శిల ఉంది. ప్రస్తుతం ప్రతిరోజు తెల్లవారుజామున శ్రీస్వామివారి కైంకర్యానికి వచ్చే అర్చకులు తమ బీగాలగుత్తిని 'కుంచెకోలను' క్షేత్రపాలక శిలకు తాకించి నమస్కరించి ధ్వజస్తంభానికి ప్రదక్షిణంగా వెళ్ళి ఆలయప్రవేశం చేస్తారు. అలాగే రాత్రి ఏకాంతసేవ అనంతరం ఇంటికి వెళ్తూ అర్చకస్వాములు తమ బీగాలను కుంచెకోలను ఈ క్షేత్రపాలక శిలకు తాకించి నమస్కరించి ఇంటికి వెళ్తారు. ఇది ఈనాటికీ నిత్యము కొనసాగుతున్నది.

శ్రీకృష్ణపరమాత్మ అందించిన అమృతభాండం గీతాశాస్త్రం. ఇది ఒక ప్రాంతం వారికి గాని, దేశం వారికి గాని కాదు. సమస్త ప్రపంచానికి చెందింది. ఇది సర్వసమ్మతమైంది.

నరుదు అనగా మానవుడు, అర్జునుడు అని రెండర్థములు. ఆనాడు యుద్ధారంభమున అర్జునుడు ఏదిధర్మమో, ఏది అధర్మమో, ఏది కర్తవ్యమో, ఏది అకర్తవ్యమో తెలుసుకోలేక విషాదం చెందాడు. కృష్ణపరమాత్మ గీతా జ్ఞానము అనే అమృతాన్ని అందించి కర్తవ్యోన్ముఖునిగా చేసాడు. అలాగే ఈనాడు నరుడు (మానవుడు) సమస్యల నుండి బయటపడి ప్రశాంతతను పొందటానికి గీత ఎంతగానో ఉపకరిస్తుంది. ధర్మమార్గాన జీవిత లక్ష్యాలను చేరేందుకు చక్కనిదారి చూపుతుంది. ఇంతటి మహోన్నతమైన గ్రంథాన్ని అందించిన విష్ణుసన్నిభుడు వ్యాసునికి యావత్ మానవాళి ఋణపడి ఉన్నది.

భగవద్గీతను వ్రాసింది, ఉపదేశించింది, కృష్ణపరమాత్మయే. పరమాత్మయే భగవద్గీత. భగవద్గీతయే పరమాత్మ.

శ్రీకృష్ణ పరమాత్మ కురుక్షేత్రంలో అర్జునునకు ఉపదేశించిన జ్ఞానామృతాన్ని వ్యాసమహర్షి మనకు అందించి ఋషిగా తనవంతు కర్తవ్యాన్ని పాటించాడు. వీటిలో కొన్ని భ్రష్టము కాగా ఏడువందల శ్లోకములు నేడు మిగిలినవి. ఈ ఏడువందల శ్లోకములే భగవద్గీత.

భగవానుడైన బాదరాయణుడు (వ్యాసుడు) నాలుగుముఖములు లేని బ్రహ్మ. రెండు చేతులున్న అపర విష్ణువు. నుదుటన కన్నులేని శంభుడు. సత్యం, జ్ఞానం, అనంతం బ్రహ్మ అని జ్ఞాన స్వరూపుడైన బ్రహ్మకు అర్థం. నాలుగు ముఖాలతో వేదాలనుభ్యసించుచున్న బ్రహ్మ, ఎంతటి జ్ఞాన సంపన్నుడో, అంతటి జ్ఞాన సంపన్నుడు వ్యాసమహర్షి. మనకు తన రచనల ద్వారా జ్ఞాన ప్రకాశం కావిస్తున్నాడు. స్థితికారకుడు చతుర్భుజుడైన విష్ణువు సర్వత్ర వ్యాపించి సకల ప్రాణులను పోషిస్తున్నట్లే జ్ఞానసంపదతో మనలను పోషిస్తున్నాడు. ఫాలభాగమున కన్నుగల శివుడు ప్రాణులను లయం చేసుకొనునట్టే, వ్యాసమహర్షి తన జ్ఞాననేత్రంచే మనలను మోక్షానందంతో లయం చేసుకుంటున్నాడు. ఈ విధంగా వ్యాసభగవానుడు త్రిమూర్త్యాత్మకుడై, జగత్గురువుగా నివాళులందుకొంటున్నాడు.

శ్రీరంగనాథుడు



ధ్వజస్తంభం దాటుకుని వెండివాకిలి ద్వారా లోనికి ప్రవేశించిన వెంటనే మనకు ఎదురుగా శేషసాయి అయిన శ్రీరంగనాథుడు దర్శనమిస్తాడు. బంగారుపూతగల ఈ చిన్ని విగ్రహ మూర్తికి పైభాగంలో శ్రీవరదరాజ స్వామి, కిందిభాగంలో శ్రీవేంకటేశ్వర స్వామివారి మూర్తులు కూడా ఉన్నాయి. బంగారు వాకిలికి ఎదురుగా ఉన్న గరుడ మందిరానికి వెనుకభాగంలో ఏర్పాటు చేయబడిన ఈ ముగ్గురు మూర్తులు వైష్ణవులకు అత్యంత ప్రధానమైన శ్రీరంగం, కంచి, వేంకటాచలం అనే మూడు క్షేత్రాల ప్రాధాన్యాన్ని గూర్చి ప్రబోధిస్తూ ఉన్నాయి. ఈ రంగనాథుని సన్నిధినుంచే భక్తులు తెల్లవారు జామున అంగ ప్రదక్షిణాన్ని ప్రారంభించి విమాన ప్రదక్షిణం చుట్టివచ్చి ఇక్కడే పూర్తి చేస్తారు.

రామరాజ్యం

ఆచార్య పాపిరెడ్డి నరసింహారెడ్డి, 9000637657.

భారతీయసాహిత్యంలో రామాయణానికి ఎంతో ప్రశస్తి ఉంది. రామరాజ్యం అంటే ఎంతో ఆదరమూ, అనుసరణీయతా ఇప్పటికీ ఉన్నాయి.

'రామరాజ్యం' అనే భావన రామునిరాజ్యం ఎలా ఉండేదో తెలుపుతుంది. ఒక ఆదర్శరాజు పాలన ఎలా ఉండేదో వివరిస్తుంది. దాన్ని తరతరాలుగా అనంతర కాలపురాజులు ఎలా అనుసరించారో తెలుపుతుంది.

తెలుగుసాహిత్యంలో చాలాకావ్యాల్లో 'రామరాజ్య' ప్రస్తావన ఉంది. ఆముక్తమాల్యదలో రాయలపాలన 'ప్రజలకెల్లను కడు రామరాజ్యమయ్యె' అని వర్ణించబడింది.

ఆదికవి వాల్మీకి శ్రీమద్రామాయణంలో రామరాజ్యం గురించి వర్ణించాడు. (రామా.యుద్ధకాండ 131 సర్గ 99 నుండి 107 శ్లోకాలవరకు)

శ్రీరాముని రాజ్యపాలనలో క్రూరమృగాల బాధలేదు. వ్యాధుల భయం లేదు. (శ్లో.99)

ఎందుకంటే విస్తారంగా అడవులు ఉండేవి. కాబట్టి అవి అడవులు దాటి జనపదాల్లోకి రావలసిన అవసరం కలగలేదు.

రామరాజ్యంలో ప్రజలకు వ్యాధులభయం ఉండేదికాదు. అంటే నిత్యారోగ్యం వర్ధిల్లుతూ ఉండేది. రాజు ప్రజల ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించేవారు. అందువల్ల ఆనాటి ప్రజలకు ఏ రోగాలభయం ఉండేదికాదు.

రామరాజ్యంలో దొంగలభయం ఉండేదికాదు. ఎలాంటి అనర్థాలు ఉండేవికావు. పెద్దలు బ్రతికి ఉండగా పిల్లలు మృత్యువుపాలు అయ్యేవారుకాదు. ప్రజలందరూ ధర్మనిరతులై సుఖజీవనం సాగిస్తూ ఉండేవారు. వాళ్ళు సదా ఆ రాముడినే ధ్యానిస్తూ, పరస్పర విరోధాలు లేక ఆత్మీయతతో మెలగుతూ ఉండేవారు.

ప్రతివారికీ గౌరవనీయమైన బ్రతుకు తెరువు ఉండేది. రామరాజ్యంలో దొంగల భయం ఉండేదికాదు. రాముని పాలనలో అతివృష్టి, అనావృష్టి లాంటివి ఉండేవికావు. ప్రజలు ఎలాంటి అనర్థాలు లేకుండా ప్రశాంతంగా జీవిస్తూ ఉండేవారు.

రామరాజ్యంలో రాజు సాక్షాద్విష్ణువు అవతారమైన శ్రీరామ చంద్రుడు. 'రామో విగ్రహవాన్ ధర్మః' రాముడు ధర్మస్వరూపుడు. నాటి ప్రజలు రాజుననుసరించేవారు. కామసాధనలోనూ, అర్థసాధనలోనూ ధర్మాన్ని పాటించేవాళ్ళు. కాబట్టే వాళ్ళ జీవితాలు సుఖమయంగా గడిచేవి. పెద్దలకళ్ళముందే పిల్లలు అపమృత్యువు

కృష్ణరాయ మండపం



మహాద్వారానికి ఆనుకుని లోపలవైపు పదహారు స్తంభాలతో ఎత్తైన మండపం నిర్మింపబడి ఉంది. ఈ మండపాన్ని కృష్ణరాయల మండపమని, ప్రతిమామండపమని అంటారు. ఈ మండపం విజయనగర శిల్పసంప్రదాయ రీతిలో నిర్మించబడింది. శ్రీకృష్ణరాయల వారికి ఇరుపక్కలా ఆయన దేవేరులైన తిరుమలదేవి, చిన్నాదేవులు, ఈ ముగ్గురు శ్రీవేంకటేశ్వరునికి ఎదురుగా నిల్చుని అంజలి ఘటిస్తున్నట్లుగా ప్రతిష్ఠితులై ఉన్నారు. క్రీ.శ.1517 న శ్రీకృష్ణరాయలవారే స్వయంగా తమ విగ్రహాలను ఇక్కడ ప్రతిష్ఠించుకున్నారు. ఈ విగ్రహాల భుజసీమల్లో వారి నామధేయాలు లిఖింపబడి ఉన్నాయి. ఆనాటినుండి ఇది కృష్ణరాయమండపమని ప్రశస్తి పొందింది.

పాలయ్యేవాళ్ళు కాదు. సాధారణంగా అధర్మరాజ్యం అయితేనే ఇలాంటి అపమృత్యువులు సంభవిస్తాయి.

ప్రజలు ప్రభువునే సదా ధ్యానిస్తూ ఉండేవారు. ప్రజలు ధర్మతత్పరులుగా ఉండేవారు. కపటాలూ, కార్పణ్యాలూ లేనందువల్ల ఆత్మవిరోధాలు లేకుండా ఆత్మీయతతో కలసిమెలసి ఉండేవారు.

ఆ ప్రభువుపాలనలో ప్రజలు దీర్ఘాయువులై సంతాన సమృద్ధి కలిగి ఉండేవారు. శోకరహితులై ఆరోగ్యభాగ్యాలతో వర్ధిల్లుతూ ఉండేవారు. ఆ రాజ్యంలో ఎవరి నోటవిన్నా రామనామమే. రాముని గాథలే. జగమంతా రామమయమై విలసిల్లుతూ ఉండేది.

భారతీయపురాణాల్లో యుగయుగానికీ మానవుల ఆయుస్సు తరుగుతూ ఉంటుందని చెప్పబడింది. త్రేతాయుగంలో ప్రజలు ఎక్కువకాలం జీవించి ఉండేవాళ్ళు. ఆరోగ్యానికీ, భాగ్యానికీ కొదవలేదు కాబట్టి ప్రజలు శోకరహితులుగా ఉండేవారు. రాజ్యం అంతా రామనామమే! రాముని గాథలే! అంటే రాముడు ప్రజల్ని ఎంత అపురూపంగా చూసుకొనేవాడో తెలుస్తుంది.


వృక్షాలన్నీ లావైన బోదెలు కలిగి విలసిల్లుతూ ఉండేవి. అవి నిత్యమూ పుష్పిస్తూ, ఫలిస్తూ కనువిందు చేస్తుండేవి. సకాలంలో వానలు కురిసేవి. వాయువులు హాయిగా వీస్తూ ఉండేవి.

భారతీయులు ప్రకృతి ఆరాధకులు. వాళ్ళకు చెట్లు, కోతులూ, పాములూ ఇలా సర్వప్రాణులు ఆరాధ్యనీయాలే! నాటి భారతీయులు ఈనాడు మనం ప్రచారం చేసే వాతావరణసమతుల్యాన్ని చక్కగా పాటించేవారు. చెట్లు లావైన మొదళ్ళు కలిగి ఉడేవి. అంటే చెట్లు వాటంతట అవి పడిపోయేవరకు అలాగే పెరగనిచ్చేవాళ్ళు అని భావం. అందువల్లే వానలు సకాలంలో కురుస్తూ ఉండేవి. 'నెల మూడు వానలు నిండ గురిసె' అనేది తెలుగులో ఓ సూక్తి. హరితవర్ణఅడవుల వల్ల గాలులు హాయిగా పిల్లగాలుల్ని వీచేవి. చెట్లు లేక ఇప్పుడు భూమి వేడెక్కి మనం ఎలాంటి వేడిగాలులు పీలుస్తున్నామో తెలిసిందేగదా!

అన్నివర్గాలవారు దురాశలేనివాళ్ళై, తమ తమ కర్మలందే ప్రవర్తిల్లుతూ సంతుష్టి చెంది ఉండేవారు. ఆ రాజ్యంలో ప్రజలు శుభలక్షణులు, ధర్మనిరతులు. సత్యమే పలికేవాళ్ళు. స్వధర్మం ఆచరించడంలోనే ఆసక్తిగలవాళ్ళు.

త్రేతా, ద్వాపర యుగాల్లో ప్రజలందరికీ విధ్యుక్త కర్మలంటూ నియమించబడినవి ఉన్నాయి. వాటిని వాళ్ళు శ్రద్ధగా పాటించేవాళ్ళు. స్వధర్మంలో మరణం అయినా ఫర్వాలేదు– పరధర్మం భయావహం అని భావించేవాళ్ళు. దీనికి భారతంలోని ధర్మవ్యాధుడు ఒక ఉదాహరణ. 'స్వధర్మే నిధనం శ్రేయః – పరధర్మో భయావహ' అని నాటి ప్రజలు మనస్ఫూర్తిగా నమ్మేవాళ్ళు.

సంపంగి ప్రదక్షిణ



వెండివాకిలి గోపుర ప్రాకారానికి, బయట మహాద్వార గోపుర ప్రాకారానికి మధ్యగల సుమారు ముప్పై అడుగుల వెడల్పు ఉన్న ప్రదక్షిణ మార్గాన్ని సంపంగి ప్రదక్షిణ అంటారు. ఆలయం లోపల మనం ప్రవేశించిన వెంటనే ఉండే మొదటి ప్రదక్షిణ మార్గమే ఈ సంపంగి ప్రదక్షిణ మార్గం. పూర్వం ఈ ప్రదక్షిణ మార్గంలో స్వామివారి పూజకు ఉపయోగపడే సంపంగి (చంపక వృక్షాలు) పూల వృక్షాలు అధికంగా ఉండేవట. అందువల్లే దీనికి చంపక ఆవరణమని చంపక ప్రదక్షిణమని, సంపంగి ప్రదక్షిణమని పేర్లు ప్రసిద్ధిగా ఏర్పడ్డాయి. వానలు పడే రోజుల్లో ఆలయం బయట ఊరేగించడానికి వీలులేని రోజుల్లో స్వామి సంపంగి ప్రదక్షిణలో తిరిగేవారట. ఈ చోటనే వ్యాసరాయలు చాలాకాలం తపస్సు చేశారట.

మన ఉపనిషత్తులు 'సత్యం వద ధర్మం చర' అని ఘోషిస్తున్నాయి గదా! వాటికి రామరాజ్యప్రజలే సజీవసాక్ష్యులు.

శ్రీరాముడు స్వయంగా ధర్మం, నీతినియమాలు పాటించి చూపేవాడు. తద్వారా ప్రజలు పాటించేవారు.

శ్రీరాముడు తన రాజ్యంలోని ప్రజలు తనను, తన కుటుంబసభ్యులను గురించి ఏమనుకుంటున్నారోనంటూ నిత్యమూ వేగులద్వారా తెలుసుకునేవాడు.

రాజ్యంలోని ఓ రజకుడు పరమసాధ్వి సీతపై నింద వేశాడని వేగులద్వారా వార్త విన్నాడు.

ఆ వార్తకు శ్రీరామునిలో సంఘర్షణ మొదలైంది. సీత సాధ్వి అని తనకు తెలుసు. అయినా ఓ వ్యక్తి నింద వేయడం జరిగింది. రాముడు ఒక వ్యక్తిగా గాకుండా సమాజరక్షకుడైన రాజుగా ఆలోచించాడు. ఆ యుగధర్మంప్రకారం కుటుంబంకోసం, ఒక వ్యక్తినీ, ఊరుకోసం ఒక కుటుంబాన్నీ, దేశంకోసం ఒక ఊరినీ త్యజించడం ధర్మం.

రాముని విధ్యుక్తధర్మం తన భార్యను కాపాడుకోవడం లేదా ఆమెతో పాటు రాజ్యం వదిలేసి మళ్ళీ అడవులకు వెళ్ళడం కాదు. కోసలరాజ్యప్రజలను కన్నబిడ్డల్లా పాలించడం. అందుకే తనకెంత బాధాకరమైనా అతను సీతాదేవిని పరిత్యజించాడు.

శ్రీరాముడు అన్ని విషయాల్లోను ప్రజల అభిప్రాయాన్ని మన్నించేవాడు. ఆయన ప్రజల్ని కన్నబిడ్డల్లాగా పదకొండువేల సంవత్సరాలు పాలించిన తర్వాత ఒకనాడు బ్రహ్మ పంపగా కాలపురుషుడు వచ్చాడు. రామావతారలక్ష్యమైన అసురసంహారం జరిగిందని, వేలఏండ్లపాటు ప్రజలు సుఖశాంతుల్తో వర్ధిల్లారని – ఇక ఈ అవతారాన్ని సమాప్తి చేస్తే బాగుంటుందని బ్రహ్మసందేశం వినిపించాడు.

శ్రీరాముడు వసిష్ఠుని సలహామేరకు సభ జరిపి అయోధ్యా వాసులను అభ్యర్థించాడు. తనకు అనుమతిస్తే లవకుశులకు రాజ్యం అప్పజెప్పి దేహత్యాగం చేస్తానని తెలియజేశాడు.


అయోధ్యాపౌరులు తాము సమ్మతిస్తామని అయితే తాము కూడా శ్రీరామునితోపాటు దేహత్యాగం చేయడానికి ఒప్పుకోమని చెప్పగా అందులకు రాముడు అంగీకరించాడు.

శ్రీరాముడు సోదరులతో అయోధ్యానగరవాసులతోపాటు సరయూనదిలో దిగి, పరంధామం చేరి, సాకారరూపమైన శ్రీమహావిష్ణువుగా విలసిల్లాడు.

అలా అయోధ్యలో పౌరులేకాక సకల పశుపక్ష్యాదులు చివరికి సూక్ష్మప్రాణులు కూడా దేహత్యాగం చేశాయి. అలా అయోధ్య నిర్జనమూ, నిష్ప్రాణమూ అయింది. ఇది రాముడంటే పౌరులకు మాత్రమేకాదు సర్వ ప్రాణులకూ ఉన్న భక్తిని వ్యక్తం చేస్తోంది.

సంకీర్తన భండారం

విమానప్రదక్షిణ మార్గంలో దక్షిణాభిముఖంగా ముందుకు చొచ్చుకొని పెద్దపెద్ద చెక్కడపు రాళ్ళతో నిర్మింపబడినదే సంకీర్తనా భాండారం. దీన్నే 'తాళ్ళపాక అర' అని కూడా అంటారు. ఈ భాండారపు గదికి చెక్కతలుపులు బిగించబడిన చిన్న ద్వారం ఉంది. ఈ సంకీర్తన భాండారానికి ఇరువైపుల అన్నమాచార్యులవారి విగ్రహం, పెద్దతిరుమలాచార్యుల వారి విగ్రహాలు ఉన్నాయి. తాళ్ళపాక వంశీయులైన అన్నమాచార్యులు ఆయన కుమారుడు పెద్ద తిరుమలాచార్యుడు అతని పుత్రుడైన చిన తిరుమాలాచార్యులు తిరుపతి శ్రీ వేంకటేశ్వరునిపై రచించిన సంకీర్తనలను రాగిరేకులపై చెక్కించి ఈ రాతి అరలో శాశ్వతంగా ఉండేట్లుగా భద్రపరిచారు. అందుకే ఈ రాతి అరను రాగిరేకుల అర అని కూడా అంటారు.



తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

తిరుమలలో భక్తులు చేయవలసినవి

1. తిరుమలకు బయలుదేరేముందు మీమీ ఇష్టదేవతలను పూజించండి.
2. శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించేముందు శ్రీవారిపుష్కరిణిలో స్నానంచేసి, శ్రీవరాహస్వామిని పూజించండి.
3. ఆలయంలో పూర్తిగా నిశ్శబ్దాన్ని పాటిస్తూ "ఓం శ్రీవేంకటేశాయ నమః" అని మీలో మీరు శ్రీవారిని స్మరించుకోండి.
4. ఆలయంలో ఉన్నప్పుడు స్వామివారిపైనే మీ ధ్యాస ఉంచండి.
5. తిరుమల సమీపంలో ఉన్న ఆకాశగంగ, పాపవినాశనం తీర్థాలలో స్నానం చేయండి.
6. తిరుమలలో ఉన్నప్పుడు మన సనాతనసంప్రదాయాలు, ఆచారవ్యవహారాలు విధిగా పాటించండి. సంప్రదాయ దుస్తులు, తిరునామం ధరించండి.
7. తిరుమలపై సర్వాలంకారాలు స్వామివారికేనని గ్రహించండి. పూలు, అలంకరణ దినుసులు, సుగంధద్రవ్యాలు సొంతానికి వినియోగించకండి.

తిరుమలలో భక్తులు చేయకూడనివి

1. విలువైన ఆభరణాలు, ఎక్కువడబ్బు మీవద్ద ఉంచుకోకండి.
2. శ్రీవారిదర్శనంకోసం త్వరపడకండి. క్యూలో మీవంతు వచ్చేవరకు ఆగండి.
3. ఆచారవ్యవహారాలప్రకారం ఆలయార్హత లేనిసందర్భాలలో ఆలయంలోకి రాకండి.
4. అపరిచితులను, వసతిగృహాలలోనికి అనుమతించకండి, వారిని నమ్మి గదితాళాలు ఇవ్వకండి.
5. నీరు, విద్యుత్తు వృథా చేయకండి.
6. నాలుగుమాడవీధులలో పాదరక్షలు ధరించకండి.

తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి

భక్తులకు సూచన

భక్తుల సౌకర్యార్థం తిరుమలలో వివిధ ప్రాంతాలలో నడుపబడుతున్న మినీ కల్యాణకట్టలలో తలనీలాలు, కత్తెర్లు సమర్పించుటకు వసూలుచేస్తున్న రూ.10/- ల రుసుమును తేది.01-05-2015 నుండి తొలగించి పూర్తిగా ఉచితం చేయబడింది. కావున భక్తులు తలనీలాలు, కత్తెర్లు సమర్పించుటకు ప్రధానకల్యాణకట్టలోగాని, మినీకల్యాణకట్టలలోగాని ఎటువంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదు. భక్తులు ఈ విషయాన్ని గమనించగలరు.

సన్నిధి భాష్యకారులు



తాళ్ళపాకవారి సంకీర్తన భండారానికి ఆనుకుని తూర్పువైపు దక్షిణాది ముఖంగా ముందుకు చొచ్చుకుని ఉన్న మందిరమే భగవద్రామానుజుల వారి సన్నిధి. తిరుమల శ్రీవారి ఆలయ ప్రాంగణంలో విమాన ప్రదక్షిణ ఆవరణలోని చిన్న గుడిలో వెలసి ఉన్న శ్రీరామానుజులను సన్నిధిభాష్యకారులు అని అంటారు. తిరుమల శ్రీనివాసుని సన్నిధిలో వేంచేసి ఉన్నందువల్ల, భాష్యాలను వివరిస్తూ వ్యాఖ్యానముద్రతో ఉన్నందు వల్ల, రామానుజులవారు "సన్నిధి భాష్యకారులు" గా వాసికెక్కారు. ఈ మండపంలో శ్రీరామానుజులవారి శిలామూర్తి సుమారు రెండు అడుగుల ఎత్తుతో, పద్మాసన స్థితిలో, వ్యాఖ్యాన ముద్రతో ప్రతిష్ఠించబడి ఉంది.

ఉపకార్యనిర్వహణాధికారి, కళ్యాణకట్ట



తిరుమల తిరుపతి దేవస్థానములు

ప్రధాన సంపాదక కార్యాలయం
సప్తగిరి మాసపత్రిక చందా వివరాలు

- తిరుమల తిరుపతి దేవస్థానం ఆరు భాషలలో సప్తగిరి మాసపత్రికను వెలువరిస్తున్నది.
- తెలుగు, తమిళ, కన్నడ, ఆంగ్ల, హిందీ, సంస్కృత భాషలలో విడివిడిగా సప్తగిరి మాసపత్రిక వెలువడుతున్నది.
- సప్తగిరి మాసపత్రిక సంవత్సర చందా రూ. 60/-లు. జీవిత చందా రూ. 500/-లు.
- సంస్కృత సప్తగిరి మాసపత్రికకు సంవత్సర చందా రూ. 60/-లు. ప్రస్తుతం జీవితచందా సౌకర్యం లేదు.
- విదేశాలకు సప్తగిరి సంవత్సర చందా రూ. 850/-లు. జీవితచందా సౌకర్యం లేదు.
- సప్తగిరి మాసపత్రికను (ఆరు భాషలు) అంతర్జాలంలో (ఇంటర్‌నెట్) చదువుకోవడానికి, డౌన్‌లోడ్ చేసుకోవడానికి వీలు కల్పించబడింది.
- పాఠకులు తమ సూచనలను సలహాలను పంపితే ఆచరణ సాధ్యమైన వాటిని స్వీకరించి అమలు చేస్తాము. శ్రీవారి ధార్మికవాణిని మీరు చదివి, పదిమందిచేత చదివించండి.

వెబ్‌సైట్: www.tirumala.org. (or) www.tirupati.org

- సప్తగిరి మాసపత్రికకు చందాలను డి.డి. / ఎం.ఓ. / ఇ.ఎం.ఓ. ద్వారా చెల్లించవచ్చును. వీటితోపాటు ప్రస్తుతం ఆన్‌లైన్ ద్వారా కూడా చందాలు స్వీకరిస్తాము.

వెబ్‌సైట్ : www.tirumala.org. (or) www.tirupati.org

- తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రచురణల విక్రయకేంద్రాల్లో, 'సప్తగిరి' ప్రధాన సంపాదక కార్యాలయ పనివేళల్లో ప్రత్యక్షంగా చందాలు చెల్లించవచ్చును.

వివరాలకు:-

ప్రధాన సంపాదకులు,
ప్రధాన సంపాదక కార్యాలయం,
టి.టి.డి. ప్రెస్ కాంపౌండ్, కె.టి.రోడ్డు,
తిరుపతి - 517 507.
ఫోన్ నెం. 0877 - 2264543.

తిరుమల తిరుపతి దేవస్థానములు

"సప్తగిరి" మాసపత్రికను చదువుకోవడానికి,
డౌన్‌లోడ్ చేసుకోవడానికి

వెబ్‌సైట్ www.tirumala.org. (or) www.tirupati.org వెళ్ళి
Latest updates click చేయాలి,

చేసిన తర్వాత కావలసిన భాషలో
సప్తగిరిని ఎంపిక చేసుకోవచ్చు.

శరన్నవరాత్రులు - సప్తమాతృకలు

ఎల్.శ్రీకాంత్, 9480065333



శరన్నవరాత్రులు సందర్భంగా ...

ఈ సృష్టిలో అనేక రకాల శక్తులున్నాయి. సర్వశక్తుల సమాహార స్వరూపిణే ఆదిపరాశక్తి. ఆమెను అనేక రూపాలలో కొలుస్తారు. ఆమె సర్వవ్యాపిని, సర్వమంగళకారిణి, సర్వైశ్వర్య ప్రదాయిని, అభయప్రదాయని. ఆ ఆదిపరాశక్తిని ఆశ్వయుజ మాసంలో తొలిరోజు నుంచి, తొమ్మిది రోజులు, తొమ్మిది రూపాలతో కొలుస్తారు. ఆశ్వయుజ మాసంలో ఆమెను పూజించడం వల్ల సర్వశుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.

ఈ శరన్నవరాత్రుల్లో ఆదిపరాశక్తిని అనేక రూపాలలో అనేక కారణాలతో అనేక ఆకాంక్షలతో ఆరాధిస్తారు. ఉన్నవి తొమ్మిది రూపాలైనా వారివారి భావనానుసారం, విభవానుసారం, మనోగతకోరికల సిద్ధికోసం వేరు వేరు రూపాల్లో కొలుస్తారు.

ఆశ్వయుజం దేవీ నవరాత్రుల పేరిట పలురూపాల్లో ఆ ఆది పరాశక్తిని ఆరాధించే పర్వదినాల మాసం. వేలాది రక్కసులను సంహరించి సర్వ లోకాలకు విముక్తిని ప్రసాదించిన భగవతి ఆదిపరాశక్తి.

విశ్వనిర్వహణ శక్తిని జగన్మాతగా దర్శించి, వేదపురాణాలు, ఆ శక్తి తాలూకు వివిధ కోణాలను వివిధరూపాలుగా ఆవిష్కరించాయి. వాటి ఉపాసనా విధులను ఏర్పరచాయి. ఆ పద్ధతిలో "సప్తమాతృకా" తత్త్వం ఒకటి.

శుంభ, నిశుంభ, మహిషాదుల వంటి వేలాది అసురులు బలగర్వితులై, సమస్త లోకవాసులను హింసిస్తుండేవారు. అటువంటి అసురులను అమ్మవారు సంహరించే సమయంలో భయంకరమైన అసురసేనల్ని నిర్మూలించడానికి బ్రహ్మాదిదేవతల్లోని శక్తులు మూర్తులు ధరించి వచ్చినట్లుగా "దేవీ మాహాత్మ్యం" వర్ణించింది. అమ్మవారు ధరించిన శక్తులను "సప్తమాతృకలు" అని అంటారు అవి..

1. బ్రహ్మలోని శక్తి – బ్రాహ్మీ 2. విష్ణువులోని శక్తి – వైష్ణవి 3. మహేశ్వరునిలోని శక్తి – మహేశ్వరి 4. స్కంధునిలోని శక్తి – కౌమారి 5. యజ్ఞవరాహస్వామిలోని శక్తి – వారాహి 6. ఇంద్రుని శక్తి – ఇంద్రి 7. అమ్మవారి భ్రూమధ్యం నుంచి ఆవిర్భవించిన కాలశక్తి – చాముణ్డి.

1. బ్రాహ్మీ : – అనంత ఆకాశంలో, హృదయాకాశంలో అవ్యక్తనాదంగా ఉన్న శక్తి బ్రాహ్మీ. కంఠాది ఉపాదులతో ఈ నాదమే స్వర, అక్షరాలుగా శబ్దరూపంగా వ్యక్తమౌతుంది. సర్వశాస్త్ర జ్ఞానాలకు మూలమైన ఈ శబ్ద స్వరూపిణిని ఉపాసించడం జ్ఞానదాయకం.

జయవిజయులు



శ్రీవైకుంఠంలో వలెనే ఈ తిరుమహామణి మండపంలో బంగారు వాకిలికి రెండువైపులా శంఖచక్రగదాధరులై ద్వారపాలకులైన జయవిజయుల విగ్రహాలు నిలిచి ఉంటాయి. ఈ పంచలోహ మూర్తుల ఎత్తు సుమారు పదేసి అడుగులు ఉంటాయి. బంగారు వాకిళ్ళతోబాటు ఈ జయవిజయుల కటాంజనాలకు కూడా బంగారు పూతరేకులు తాపబడి ఉన్నాయి. ఇవి శ్రీ స్వామి సన్నిధిలో భయభక్తులతో జాగ్రత్తగా మెలగవలసిందని బంగారు వాకిలికి దక్షిణంవైపు జయుడు, కుడిచేతి చూపుడువేలుతోను ఉత్తరంవైపు విజయుడు, ఎడమచేతి చూపుడువేలుతో హెచ్చరించే విధంగా ఉంటాయి. అహోరాత్రాలు శ్రీ వేంకటేశ్వరస్వామివారి సన్నిధిని ఏమరుపాటు లేకుండా కాపలాకాస్తూ ఉన్న స్వామిభక్తపరాయణులు వీరు.

2. వైష్ణవి:– విశ్వమంతటా తేజస్తరంగాలుగా వ్యాపించి, అన్ని వస్తువులను ప్రకాశింపజేసే అద్భుత శక్తి, స్థితికారక శక్తి ఈతల్లి.

3. మహేశ్వరి:– ప్రతిఒక్కరి హృదయంలో 'అహం' (నేను) అనే స్ఫురణ, వ్యక్తమయ్యే అంతర్యామి చైతన్యమే మహేశ్వరి.

4. కౌమారి:– సాధన ద్వారా శుద్ధమైన అంతః కరణంలో శుద్ధ సత్యాన్ని ప్రకాశింప జేసే జ్ఞానశక్తి కౌమారి.



5. వారాహి:– ఈ యజ్ఞవారాహశక్తి అన్న ప్రదాయిని. చేతిలో ధరించిన నాగలి రోకలి ఆయుధాలు, 'అన్న' ఉత్పత్తిని తెలియజేసే సంకేతాలు. మానవాది జీవులకు యోగ్యమైన అన్నాలను అందించే ఆహారశక్తి.

6. ఇంద్రి:– జగద్రక్షణకు కావలసిన వీరత్వం, దుష్టులను సంహరించే ప్రతాపం ఈ శక్తి. బలానికి సంకేతంగా వజ్రాయుధాన్ని ధరించేశక్తి.

7. చాముణ్డి:– చాముణ్డి శక్తి తెలుసుకొనుటకు అనేక పురాణగాథలు ఉన్నాయి. ఆదిపరాశక్తి, చాముణ్డిదేవి రూపంలో అవతరించింది. రక్తబీజుడు అనే రాక్షసుని అమ్మవారు సంహరించేటప్పుడు, ఆ రాక్షసుని నుంచి స్రవించే ప్రతి రక్తకణం నుంచి ఎందరో రాక్షసులు ఉత్పన్నమవుతుంటే, చాముణ్డిదేవి తన నాలికతో ఈ రక్తాన్ని పానం చేసింది. అప్పుడు ఆ అసురుడు సంహరించబడ్డాడు.

రకరకాల కామసంకల్పాలే రక్తబీజుని రక్తకణాలు. వీటి నుంచి ఉత్పన్నమయ్యే బాధాకర, అజ్ఞాన శక్తులే అసురులు. వాటిని నిర్మూలించే సమాధి స్థితిలోని దివ్య చైతన్యం చాముణ్డి.

ఏకం పరబ్రహ్మ తత్త్వం. అనేకం ప్రపంచ స్వరూపం. ఈ అనేకత్వం నుంచి ఏకత్వ స్థితిని చేరుకోవడమే సమాధి. దీనినే చాముణ్డి అని సంకేతించారు.

చండ, ముండ అనే అసురులను సంహరించినందుకు చాముణ్డి అన్నారని మరో పురాణ కథనం ఉంది. యోగపరంగా చూస్తే మూలాధారం నుంచి గ్రంథిని ఛేదించడం చండాసుర సంహారం. సహస్రారకమలంలో ప్రవేశించేటప్పుడు జరిగే ఛేదనం ముండాసుర సంహారం.

నిశితంగా పరిశీలిస్తే 1. విశ్వాన్ని నడిపే శక్తులు 2. యోగసాధన వల్ల మనలో మేల్కొనే దివ్యశక్తులు – వీటిని విభిన్న శక్తి రూపాలుగా పురాణాలు ఆవిష్కరించాయని స్పష్టమవుతుంది.

ఈ సర్వశక్తుల సమన్వయ రూపిణి అయిన జగన్మాతను పూజించి ధన్యతను పొందుదాం.

ఘంటా మండపం



బంగారు వాకిలికి దాని ఎదురుగా ఉన్న గరుడమందిరాన్ని అనుసంధానిస్తూ నిర్మింపబడిన మండపాన్ని ఘంటామండపం అంటారు. ఈ విశాలమైన మండపంలో ప్రతిరోజు తెల్లవారుజామున 'కౌసల్యా, సుప్రజా, రామా' అంటూ శ్రీనివాసునికి మేలుకొలుపులు జరుగుతాయి. ఈ మండపంలోనే బంగారు వాకిలికి దక్షిణంవైపున రెండు పెద్ద ఘంటలు చెక్కదూలానికి పెద్ద ఇనుప గొలుసులతో వేలాడకట్టబడి ఉన్నాయి. ఈ ఘంటలు స్వామివారికి నివేదన జరిగే సమయాల్లో మోగించబడతాయి. అందుకే దీనిని ఘంటామండపమని, తిరుమహామణిమండపమని కూడా వ్యవహరిస్తారు.

బ్రహ్మోత్సవ చిత్రచయనిక



సర్వాభరణభూషిత
శ్రీ మలయప్పస్వామి



14-10-2015 పెద్దశేషవాహనం (రాత్రి)



15-10-2015 చిన్నశేషవాహనం (పగలు)



18-10-2015
గరుడవాహనం (రాత్రి)



16-10-2015
సింహవాహనం (పగలు)



16-10-2015
ముత్యపు పందిరివాహనం (రాత్రి)



17-10-2015
కల్పవృక్షవాహనం (పగలు)



17-10-2015
సర్వభూపాలవాహనం (రాత్రి)



18-10-2015
పల్లకీలో మోహినీఅవతారోత్సవం (పగలు)



20-10-2015
సూర్యప్రభవాహనం (పగలు)



19-10-2015
హనుమద్వాహనం (పగలు)



19-10-2015
గజవాహనం (రాత్రి)






20-10-2015
చంద్రప్రభవాహనం (రాత్రి)



21-10-2015
అశ్వవాహనం (రాత్రి)



22-10-2015 చక్రస్నానం (పగలు)



21-10-2015
స్వర్ణరథోత్సవం (పగలు)

సప్తర్షులు దర్శించిన సప్తగిరీశుడు

జూలకంటి బాలసుబ్రహ్మణ్యం, 9985670152



సప్తర్షులు ఏడుమంది. వాళ్లే కశ్యపుడు, అత్రిమహర్షి, భరద్వాజుడు, విశ్వామిత్రుడు, గౌతముడు, జమదగ్ని, వశిష్ఠమహర్షి. ఈ ఏడుమంది మహర్షులు ఒకటీ, రెండూ కాదు కొన్నివేల యుగాలు తపస్సులు చేశారు. ఆ తపోబలంతో నక్షత్రమండలంలో నక్షత్రాలుగా ఇప్పటికీ ప్రకాశిస్తూనే ఉన్నారు. ఆకాశంలో రాత్రిపూట, ఉత్తరదిక్కున ఈ సప్తర్షిమండలాన్ని కన్నులారా దర్శించవచ్చు.

ఈ ఏడుమందీ ఒక జట్టు. ఎక్కడికి వెళ్లినా అందరూ కలిసే వెళ్తారు. తీర్థయాత్రలకైనా సరే! లేదా ఏ లోకాలకైనా సరే! కలిసికట్టుగా వెళ్తుంటారు. వింతలు, విశేషాలు చూస్తూ పరస్పరం చెప్పుకొంటూ, చర్చించుకొంటూ ఆనందిస్తూంటారు. వారి సంచారంలో, వారి యాత్రల్లో, వారి చర్చల్లో లోకకల్యాణకారకాలైనవి ఎన్నో ఉంటాయి.

నక్షత్రమండలంలో ముక్కు మూసుకొని తపస్సుల్లో మునిగి ఉన్న వీళ్లకు, కాలచక్రం ఎంత తిరిగిందో తెలియదు. ఏ యుగం గడుస్తున్నదో కూడా వారికి తెలియదంటే ఆశ్చర్యం లేదు. కొన్నివేల ఏండ్ల తర్వాత తపస్సులనుంచి తేరుకొన్న ఈ సప్తర్షులు, కొన్నిరోజులు అలా తిరిగొద్దాం అనుకొన్నారు. ఎక్కడో ఎందుకు ముందు వైకుంఠానికి వెళ్దాం. ఆ తర్వాత కైలాసం వెళ్దాం అనుకొన్నారు. అనుకొన్నదే తడవు అందరూ సరే అంటే సరే అని కూడబలుక్కున్నారు. ఇంకేం తపోబలం ఉన్నవారు కదా! ఋషులందరూ నక్షత్రలోకంనుండి నేరుగా శ్రీ వైకుంఠంలోని బంగారువాకిళ్ల ముందర వాలారు.

లోపలికి వెళ్దాం అనుకొన్నంతలో వారికి ఒక దృశ్యం కంటబడింది. అందరూ ఆశ్చర్యపడ్డారు. ఏమది అంటే!

ద్వారపాలకులైన జయవిజయులు తమగదల్ని వైకుంఠద్వారం వద్ద ఇరుప్రక్కలా గడపకు ఆనించారు. వాకిలిముందర కూర్చొని తీరిగ్గా గవ్వలాట ఆడుకొంటున్నారు. వాళ్లు పరిసరాల్నే మరచిపోయి ఆటలో నిమగ్నమయ్యారు.

అదీ! ఆ ఋషుల ఆశ్చర్యానికి కారణం.

ఏమైతే ఏం? ఆ ఋషుల్లో ఒకరు దగ్గారు. ఒకరు తుమ్మారు. ఒకరేమో గోవిందా! అన్నారు. మరొకరు నారాయణా! అన్నారు. ఇంకొకరు వైకుంఠవాసా! లక్ష్మీపతీ! ఇలా అందరూ ఎవరికిష్టమైన రీతుల్లో గట్టిగానే అన్నారు.

సుదర్శన చక్రత్తాళ్వార్



తిరుమల శ్రీవారి ఆనందనిలయంలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి సన్నిధిలో శ్రీ సుదర్శన భగవానుడు పంచలోహ ఉత్సవమూర్తిగా చక్రాకృతిలో వేంచేసి దర్శనమిస్తున్నాడు. శ్రీసుదర్శన భగవానునికి ఏడాదిలో నాలుగు మార్లు శ్రీస్వామి పుష్కరిణిలో చక్రస్నానం జరుగుతుంది. శ్రీసుదర్శన భగవానుడి నామాలతో శ్రీ వేంకటేశ్వరుడు అర్చింపబడుతూ తానే సుదర్శనుణ్ణి అని స్పష్టం చేస్తున్నాడు. అందువల్లే బ్రహ్మోత్సవాల్లో శ్రీవేంకటేశ్వర స్వామివారు ఒకేపీఠం మీద తన సరసనే సుదర్శనుని ఆశీనులుగా చేసి అభిషేకం చేయిస్తారు. ఇలా తిరుమల క్షేత్రంలో సుదర్శన భగవానునికి జరిగే ఉత్సవాన్ని చక్రస్నానం అంటారు.



ఈ శబ్దాలన్నీ చెవుల్లో పడ్డ జయవిజయులు తిన్నగా తలలు పైకెత్తి ఋషులను చూశారు.

ఎవరు స్వామీ! మీరందరూ. కొన్నివేల ఏండ్లుగా మిమ్మల్ని ఎప్పుడూ చూడలేదే! చూచినట్లు కూడ గుర్తుకు రావడం లేదే! సరే! మీరు ఎవరైతే మాకేం గాని, లోపల మాస్వామి లేడు. కొన్నివేల ఏండ్లైంది. ఏలోకానికి వెళ్లాడో? మాకైతే తెలియదు, నిజమే చెబుతున్నాం. తొందరపడి శాపనార్థం పెట్టకండి. అయినా మీరు సర్వజ్ఞులు కదా! మీకు చెప్పేదేముంది అన్నారు.

తెల్లబోయిన ఋషులందరూ అక్కడనుంచి కదిలి కైలాసం వెళ్లారు. కైలాసంలో పరిస్థితి వైకుంఠంకంటె ఆయోమయంగా ఉంది. నిశ్శబ్దంగా ఉంది. చుట్టూరా పరికించి చూశారు. ఇంతలో ఇద్దరు శివకింకరులు పరిగెత్తుకొంటూ వచ్చారు. నల్లగానే కాక కొంచెం వింతగానే ఉన్నారు. ఒళ్లంతా బూడిద పూసుకున్నారు. ఇంచుమించు దిగంబరంగా ఉన్నారు.

ఎవరు మీరు! ఋషులలాగే ఉన్నారే! మా సాంబశివయ్య వెళ్లి కొన్ని యుగాలైంది. యాడికి పోయుండారో మాకైతే తెలవదు. శివయ్యతోపాటు బసవణ్ణ, గణపయ్య, కుమారయ్య అందరూ పోయింఱ్రు. అన్నీ తెలిసినోళ్లలాగా ఉన్నారే! మీబుద్ధితో కనుక్కొని అక్కడికే ఎళ్లండి మరి – అని అన్నారు.

ముక్కున వేలేసుకొన్న మునులందరూ, ఇంతకూ హరి హరు లిద్దరూ ఎక్కడి కెళ్లినట్లు? ఆ బ్రహ్మకైనా తెలుస్తుందేమో! చూద్దాం. అనుకొంటూ అందరూ కట్టకట్టుకొని సత్యలోకంలో వాలారు.

ఇక్కడ మరీ విచిత్రం! అటు వైకుంఠంలోను, ఇటు కైలాసంలోను ఒకరిద్దరైనా కనపడ్డారు. మరి బ్రహ్మగారి సత్యలోకంలో, ఒక్కరంటే ఒక్కరైనా కన్పడితేగా, మాట్లాడటానికి. చుట్టూ పరికించి చూశారు. ఆ స్థలం ఆహ్లాదంగా ఉన్నా నిశ్శబ్ద గంభీరంగా ఉంది. ఆ వాతావరణాన్ని ఎంతమాత్రం భరించలేక ఉసూరుమంటూ బయట పడ్డారు సప్తఋషులు.

ఇంతలో వారికి ఎదురు పడ్డాడు నారదమహర్షి. సప్తర్షులు, దేవర్షి నారదుడు పరస్పరం అభివాదం చేసుకున్నారు.

ఋషివరేణ్యులారా! వేల ఏండ్ల తర్వాత తమరి అందరి దర్శనభాగ్యం ఒక్కచోటే కలుగుతున్నది. అయినా, మీరందరూ ఇక్కడ కన్పడడంలో విశేషం! – అన్నట్లుగా ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశాడు ఆత్రం పట్టలేక దేవర్షి.

కులశేఖర పడి

కులశేఖరుడు కేరళ ప్రాంతానికి చెందిన మహారాజు. వైష్ణవ భక్తులైన పన్నెండుమంది ఆళ్వారులలో ఒకరు. ఈ కులశేఖరాళ్వార్ పవిత్రక్షేత్రమైన వేంకటాచలాన్ని ఉద్దేశించి అత్యంత భక్తితో పదకొండు పాశురాలను ప్రవచించాడు. ఓ వేంకటేశ్వరా నీ ముందు రాతిగడపగా పడిఉండినట్లైతే నీ ముఖారవిందాన్ని నిత్యం చూస్తూ ఉండవచ్చు కదా అని వేడుకొంటాడు. తిరుమల స్వామి సన్నిధిలో రాతిగానైనా పడిఉంటే చాలునన్న కులశేఖరుని కోరిక మేరకు శ్రీస్వామి ముందు ఉన్న ఈ గడప కులశేఖరపడి అనే పేరుతో ప్రసిద్ధి పొందింది. పడి అనగా గడప, మెట్టు అని అర్థం. శ్రీస్వామివారి పాదాలముందు నిత్యం స్మరింపబడుతూ, సందర్శింపబడుతూ ఉన్న కులశేఖరుడు ఎంతోధన్యుడు కదా! భగవద్భక్తి ప్రపూరితమైన ముకుందమాల వంటి గ్రంథాన్ని వీరు రచించారు. శయన మండపానికి గర్భగుడికి మధ్య ఉన్న ఈ కులశేఖరపడిని దాటి భక్తులు ప్రవేశించరాదు. పైన కింద ప్రక్కన ఇలా అంతటా ఈ బంగారు రేకు తాపబడి కులశేఖరపడి ఉంటుంది.



అయ్యా! నారదమునీ! నిజమే! మా నక్షత్ర లోకంలో మేం తపోనిమగ్నులమై వేల ఏండ్లు అయ్యింది. త్రిమూర్తుల్ని దర్శిద్దామని మూడు లోకాలకీ వెళ్లాం... కానీ! అని సప్తర్షులు అంటుండగానే నారదుడు బిగ్గరగా నవ్వుతూ..

"మీకు త్రిమూర్తుల దర్శనం అయ్యుండదు. ఎలా అవుతుంది. వాళ్లు అక్కడ ఉంటేగా? వాళ్లే కాదు. మీరు ఎన్ని లోకాలకి వెళ్లినా, అన్ని లోకాల్లోను ఎవరూ ఉండరు గాక ఉండరు. ఎందుకని అంటారేమో! దానికి కారణం చెబుతాను. సావధానంగా వినండి.

భూలోకంలో భరతఖండానికి దక్షిణభాగంలో 'వేంకటాచలం' అనే పరమాద్భుతమైన పర్వతం ఉంది. ముల్లోకాల్లోనూ దాని మహిమలు అనంతం, అప్రమేయం. అక్కడ ఆ దివ్య శిఖరాలపైన శ్రీ వైకుంఠపతి శ్రీమన్నారాయణుడు "వేంకటపతి" గా వేంచేసి ఉన్న విషయం మీకందరికీ తెలిసిన సంగతే! ఆ భక్తవత్సలుడికి బ్రహ్మదేవుని ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఘనంగా బ్రహ్మోత్సవాల పేరిట పదినాళ్లపాటు వేడుకలు జరుగుతున్నై. అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుని బ్రహ్మోత్సవ సంబరాలను చూడటానికి, పాల్గొనడానికి సకలలోకాలవాండ్లు భూలోక వైకుంఠానికి వెళ్లారు. వెళ్తూనే ఉన్నారు. అందులోను సాంబశివుడేమో వేంకటాచల క్షేత్రపాలకుడు! ఇక బ్రహ్మదేవుడేమో ఆ ఉత్సవాల నిర్వాహకుడు. అందువల్లే సమస్త లోకాలు ఖాళీగా ఉన్నాయి, ఉంటాయి కూడ.

అయినా, మీ పరిసరాల్లో ఏం జరుగుతోందో, ఏమాత్రం తెలుసుకోకుండా, ముక్కు మూసుకొని మీ లోకంలో మీరుంటే ఎలా?

అది సరే. తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు రమ్మని, ఈ వేళకే మీకూ ఆహ్వానం అంది ఉండాలే!


సరేలే! మనం మళ్లీ త్వరలో సప్తగిరి శిఖరాల్లో బ్రహ్మ తిరునాళ్ల సంబరాల్లో కలుసుకుందాం. నారాయణ! నారాయణ!! అంటూ అదృశ్యమయ్యాడు నారదమహర్షి.

అలాగా! అనుకొంటూ నాలుగడుగులు వేశారో లేదో సప్తర్షుల ఎదుట గరుడభగవానుడు ప్రత్యక్షమయ్యాడు, తిరుమలేశుని బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రంతో!

సమర్పణ



శ్రీవేంకటేశ్వరస్వామివారి మూల మూర్తిని అలంకరించే ఆభరణాల అలంకరణ సేవా కార్యక్రమాన్ని సమర్పణ అంటారు. సదాసమర్పణ అంటే శ్రీస్వామివారికి అలంకరింప బడే బంగారు కిరీటం, బంగారు కటిహస్తం, వరదహస్తం, ఖడ్గం, మకర కంఠి, లక్ష్మీహారాలు ఇత్యాదులు. విశేష పర్వదినాలు, ఉత్సవాల సమయంలో వజ్రకిరీటం, వజ్రాలు పొదిగిన శంఖుచక్రాలు, నవ రత్నాలతో చేయబడిన ఆభరణాలు స్వామివారికి అలంకరిస్తారు. బ్రహ్మోత్సవాల సందర్భంలో శ్రీస్వామివారి మూర్తులకు అలంకరింపబడే నగలు అత్యంత ప్రాచీనమైనవి. ఈ విశేష సమర్పణ నగలన్నీ ఈ స్నపన మండపంలోని దక్షిణపు గదిలో భద్రపరచబడి ఉంటాయి.




"మహర్షులారా! మీకోసం నక్షత్రమండలంలో వెతికాను. ఆ తర్వాత ముల్లోకాలూ తిరుగుతున్నాను. ఇక్కడ మీ దర్శనభాగ్యం కలిగింది ధన్యుణ్ణి. బ్రహ్మాండనాయకుని బ్రహ్మోత్సవాలకు ఇదే మా ఆహ్వానం! అందరూ విచ్చేయండి" – అంటూ ఎంత వేగంగా వచ్చాడో, అంత వడిగా రివ్వున ఎగిరిపోయాడు గరుత్మంతుడు.

పక్షిరాజు పలికిన స్వాగతానికి సంబరపడ్డారు సప్తర్షులు. ఎందుకు ఆలస్యం? వేంకటాచలం వెళితే, బ్రహ్మోత్సవాల వైభవాన్ని తిలకించవచ్చు. ముక్కోటి దేవతలందర్నీ, వాళ్ల మొక్కు లందుకుంటున్న ఆపదమొక్కులవాణ్ణీ దర్శించవచ్చు. అనుకొంటూ భూలోకవైకుంఠానికి ప్రయాణం కట్టారు. వాళ్లకి ఏ వాహనాలూ అక్కర్లేదుగా! వారి సంకల్పమే 'సప్తగిరుల' దరికి చేర్చింది.

అంతరిక్షం నుండే ఏడుకొండల అద్భుత తేజస్సును వీక్షిస్తూ చేతులెత్తి మొక్కారు. ఆ కొండల మధ్యలో వింతవింత కాంతులతో మహా అద్భుతంగా మిరుమిట్లు గొలుపుతున్న 'బంగారుమేడ' ఆనందనిలయ విమాన శిఖరాన్ని ఆశ్చర్యంగా, ఆనందంగా కన్నులారా చూస్తూ, ఇన్నాళ్లకు, కాదు కాదు, ఇన్ని వేల ఏండ్లకు ఈ అవకాశం కలగడం తమ అదృష్టంగా భావించారు ఆ మునులందరూ. ఏడుకొండలలో ఎటు చూసినా, ఏవైపు పరికించినా

సన్నిధి గొల్ల

సన్నిధిగొల్ల అని పిలువబడే యాదవుడు ప్రతిదినం బ్రాహ్మీ ముహూర్తంలో గోవిందనామాల్ని స్మరిస్తూ చేత చిన్న దివిటి పట్టుకుని తిరుమల శ్రీవారి ఉత్తరమాఢవీధిలో శ్రీవేంకటేశ్వరస్వామివారి సేవాకైంకర్యపరులైన వైఖానస అర్చకులను ఆహ్వానిస్తారు. వారు సన్నిధిగొల్లను అనుసరిస్తారు. బంగారు వాకిలికి వేసివున్న తాళాలన్నింటిని తీసివేసి సన్నిధిగొల్ల తాను ముందుగా లోనికి ప్రవేశిస్తాడు. కులశేఖరపడి దగ్గర మాత్రమే నిలబడి ఆనందనిలయంలో ప్రకాశిస్తున్న స్వామిని సన్నిధిగొల్ల మొట్టమొదట కన్నులారా దర్శించుకుంటాడు. శ్రీ వేంకటేశ్వరస్వామివారి సన్నిధిలో సేవాభాగ్యాన్ని వరంగా పొంది వంశపారంపర్యంగా అనుభవిస్తున్న వ్యక్తి కనుక ఇతనిని సన్నిధిగొల్ల అని వ్యవహరిస్తారు.





సందడే! సంబరమే. కొండలంతటా కోలాహలమే! ఏమీ ఈ క్షేత్ర వైభవం. ఏ కొద్దిమంది మాత్రమే వెళ్ళగలిగి, ఎప్పుడూ నిశ్శబ్ద గంభీరంగా, నిరామయంగా ఉండే శ్రీ వైకుంఠలోకం ఎక్కడ? దేవ దానవ మానవ యక్ష కిన్నర గంధర్వాది సర్వలోకాల వాండ్లకు వారూ, వీరూ అనకుండా భక్తుల ఆనంద సందోహంతో, నిత్యమూ సందడిగా ఉండే భూలోక వైకుంఠం వేంకటాచల వైభవం ఎక్కడ! అహో! అదిగో! బ్రహ్మచారులు, యతీశ్వరులు, యోగులు, మంత్రవేత్తలు, అవధూతలు, సన్యాసులు, గృహస్థులు, వానప్రస్థులు, బాలబాలికలు, కన్యలు, పుణ్యాంగనలు, పూర్వసువాసినులు, విధురులు, కుంటి గుడ్డి వికలాంగులు, అధికారులు, పండితులు, పామరులు, చక్రవర్తులు, రాజ్యాధికారులు... ఇలా ఒక్కరా, ఇద్దరా, లక్షలాదిమంది భక్తవరేణ్యుల గోవిందనామ ఘోషలతో, భజనలతో, నృత్యాలతో, ఆటపాటలతో, సంగీత నీరాజనాలతో, ఉపాసనలతో, దీపారాధనలతో, వింత వింత శోభలతో ప్రకాశిస్తున్న సప్తగిరుల సౌందర్యం ఏమని చెప్పేది. ఎంతని వర్ణించేది? ఇలా సప్తర్షులు అనుభవిస్తూ, ఎవరికివారు తమలో తాము శ్రీ వేంకట పర్వత శోభను, వైభవాన్ని పరిపరివిధాలుగా ఆనందంతో అనుభూతులను పొందారు.

శ్లో ॥ శ్రీ వేంకటేశ మతి సుందర మోహనాంగం
శ్రీభూమికాంత మరవింద దళాయతాక్షమ్
ప్రాణప్రియం ప్రవిమల సత్కరుణాంబురాశిం
బ్రహ్మేశ వంద్య మమృతం వరదం భజామి"

అంటూ మునులు ప్రార్థిస్తూ, సాక్షాత్తు సాంబశివుని క్షేత్ర పాలక పర్యవేక్షణలో, చతుర్ముఖ బ్రహ్మదేవుని ఆధ్వర్యంలో సకలలోకవాసుల సమక్షంలో జరుగుతున్న అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుని బ్రహ్మోత్సవ తిరునాళ్లను మొదటి నుంచి,చివరి వరకు కన్నులారా వీక్షిస్తూ, కొండలరాయని కమ్మనైన దివ్యప్రసాదాలను ఆస్వాదిస్తూ సంతృప్తిని పొందారు.

శ్రీనివాస భగవానుని బ్రహ్మోత్సవాలను ధ్వజారోహణ మొదలుకొని, ప్రతిరోజు ఉదయం, రాత్రి వరుసగా జరిగే పెద్దశేషవాహనం, హంసవాహనం, సింహ, ముత్యపు పందిరి, కల్పవృక్షం, సర్వభూపాలవాహనం, మోహినీ అవతారం, గరుడోత్సవం, హనుమద్వాహనం, గజవాహనం, సూర్యప్రభ, చంద్రప్రభవాహనం స్వర్ణ రథోత్సవాలలో

ఆజ్ఞాపాలక ఆంజనేయుడు



స్నపనమండపం దాటిన వెంటనే వచ్చే ఈ ఇరుకైన నడవనే రాములవారి మేడ అంటారు. ఈ రాములవారి మేడలో ఇరువైపులా ఎత్తైన అరుగులున్నాయి. దక్షిణంవైపు అరుగుమీద ఉత్తరాభిముఖంగా రాములవారి సేవా పరివార దేవతలు ఉన్నారు. శ్రీరామచంద్రుల వారి ఆజ్ఞను వింటూ చిత్తం చిత్తం అని అంటున్నప్పుడు ఆ రాములవారిపైన తన నోటి తుంపర్లు పడకుండా, శ్వాస పారకుండా చేతిని అడ్డం పెట్టుకుని భయభక్తులతో నిలిచిఉన్న మూర్తి ఈ ఆంజనేయుడు. అందువల్లనే ఈయన ఆజ్ఞాపాలక ఆంజనేయస్వామి. శ్రీరామనవమి ఆస్థానం, పట్టాభిషేకం వంటి సమయాల్లో ప్రధానపాత్ర వహిస్తున్న మూర్తి ఈయన. ప్రస్తుతం తీర్థం ఇచ్చే మండపంలో ఈ మూర్తి ఉంది.



చివరగా అశ్వవాహనం... ఇలా కన్నులారా దర్శించారు సప్తర్షులు. ఆమరునాడు ఉదయం శ్రీస్వామిపుష్కరిణిలో జరిగే "చక్రస్నానం" లో కూడ పాల్గొన్నారు.

స్వామిపుష్కరణీ స్నానం వేంకటేశ్వర దర్శనం
మహాప్రసాద స్వీకారం త్రయ త్రైలోక్య దుర్లభమ్

శ్రీస్వామిపుష్కరిణీ పుణ్యజలాలు దివ్యమైన ఔషధాలు! ఇక వేంకటేశ్వరుడేమో మృత్యు, రోగాదులను పోగొట్టే అద్భుతవైద్యుడు! శ్రీ స్వామిపుష్కరిణీ స్నానం, శ్రీ వేంకటభగవానుని దర్శనం, శ్రీస్వామివారి ప్రసాదం స్వీకరించడం అనే ఈ మూడు కార్యాలు పరమాద్భుతమైనవి. ఇవి ముల్లోకాల్లో ఎవరికీ ఒనగూడవు. అదృష్టంకొద్దీ మనకు సిద్ధించాయి అంటూ సప్తర్షులు, శ్రీస్వామి పుష్కరిణీతీర్థంలో శ్రీ సుదర్శన చక్రభగవానునితోపాటు మునకలిడినారు.

తదుపరి ఆనందనిలయ గర్భాలయంలో ఘనవేంకటేశుని దివ్యమంగళ మూర్తిని నిలువెల్ల కన్నులు చేసికొని కన్నులార్పకుండా దర్శనం చేసికొన్నారు.

బ్రహ్మోత్సవాలు ఘనంగా మంగళప్రదంగా పూర్తి అయిన తర్వాత శ్రీవారి మహామణిమండపంలో ఆస్థానం జరిగింది. ఉత్సవాలకు వచ్చిన భక్తులందరినీ అనుగ్రహించి వరాలను ఇచ్చాడు వేంకటపతి. ఆ సందర్భంలో సాంబసదాశివుడు, బ్రహ్మదేవుడు, సప్తర్షులను ఒక మాట అడిగారు. అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుని బ్రహ్మోత్సవ సంరంభాన్ని దర్శించారు కదా! శ్రీ కల్యాణ వేంకటేశ్వరుని

శయన మండపం



రాములవారి మేడ దాటి లోపల ప్రవేశించిన వెంటనే ఉన్న గదే శయనమండపం. ఈ శయన మండపంలో ప్రతిరోజు రాత్రి శ్రీస్వామి (భోగశ్రీనివాసమూర్తి) వారికి ఏకాంతసేవ జరుపబడుతుంది. ఈ గదిలో వెండిగొలుసులతో వేలాడదీయబడిన బంగారు నవారు పట్టెమంచంమీద పట్టుపరుపు పరిచి దానిపై భోగశ్రీనివాసమూర్తిని శయనింపజేస్తారు. అందువల్లే ఈ గదిని శయనమండపం అంటారు. ఈ శయన మండపంలోనే కులశేఖరపడికి ఇవతలే శ్రీనివాసునికి ఎదురుగా నైవేద్యాలు ఉంచబడతాయి. ఎట్టి పరిస్థితుల్లోను అన్నప్రసాదాలు లోనికి తీసుకుని వెళ్లరు. ఉదయం నివేదింపబడే మాత్రాదధ్యోదనం ఒక్కటే గర్భాలయంలోనికి తీసుకువెళ్తారు. ఆర్జిత సేవా భక్తులను ఇక్కడనుండే స్వామిని దర్శించడానికి అనుమతిస్తారు.

దర్శనం మీకందరికీ ఏ ఏ అనుభూతులను కలిగించింది. శ్రీనివాస భగవానుడు ఒక్కడే అయినా, ఒక్కొక్కరికి ఒక్కొక్క రకంగా దర్శనమిస్తాడు. దివ్యానుభూతులను అనుగ్రహిస్తాడు. ఎవరి దర్శనం వారిదే! ఎవరి అనుభూతి వారిదే! ఇది శ్రీ వేంకటేశ్వరుని భక్తులందరి అనుభవంలో ఉన్నదే. అందువల్ల ఓ సప్తర్షులారా స్వామివారి దర్శనంలో మీ అనుభవాలను, అనుభూతుల్ని



ఒక్కొక్కరు ఒక్కొక్క శ్లోకంలో మాత్రమే తెల్పండి. అందులోను అందరూ ఒక నియమం తప్పక పాటించాలి. అదేమంటే తమ తమ పేర్లలోని తొలి అక్షరంతో మాత్రమే శ్లోకాన్ని చెప్పాలి. చాల సంక్షిప్తంగాను ఉండాలి. అని బ్రహ్మదేవుడు చెబుతూ కూర్చొన్నాడు.

ఆనందనిలయుని ఆ నాటి కొలువులో ముక్కోటి దేవతలు ఉన్నారు. అంతేకాదు. దేవదానవ, యక్ష, కిన్నర, కింపురుష, మానవులు ఇలా ఎందరెందరో చెవులు రిక్కించి ఆత్రుతగా ఆ ఋషులు ఏం చెబుతారో, అని నిక్కి నిక్కి చూస్తున్నారు.

సప్తర్షులు లేచి నిలబడ్డారు. సప్తగిరీశునికి సాష్టాంగ దండప్రణామాలను సమర్పించారు. శ్రీనివాస భగవానుడు లక్ష్మీసమేతంగా చిన్మయహాసం చేస్తూ, ప్రారంభించమని తల పంకించాడు.

తొలిగా కశ్యపుడు ఇలా పలికారు :

శ్లో॥ కాది హ్రీమంత విద్యాయాః, ప్రాప్యైవ పరదేవతా
కలౌ శ్రీ వేంకటేశాఖ్యా, తామహం శరణం భజే.

'క' తో మొదలై 'హ్రీం' తో ముగిసే 16 అక్షరాల రహస్యమైన మంత్రానికి ప్రధాన పరదేవత, ప్రస్తుతం ఈ కలియుగంలో "శ్రీ వేంకటేశ్వరుని" గా దర్శనమిస్తున్నది. ఆ పరదేవతను ఇప్పటి శ్రీ వేంకటేశ్వరుడిగా దర్శనభాగ్యం పొందిన కశ్యపుడను నేను శరణం పొందుతున్నాను.

ఆనంద నిలయం



కులశేఖరపడి అనే బంగారు గడపను దాటితే ఉన్నదే శ్రీవారి గర్భాలయం. శ్రీవేంకటేశ్వరస్వామివారు స్వయంభువుగా సాలగ్రామ శిలామూర్తిగా ఆవిర్భవించి నిలిచిఉన్నచోటే గర్భాలయం. దీనినే ఆనందనిలయం అని అంటారు. ఈ ఆనంద నిలయంపై ఒక బంగారు గోపురం నిర్మించబడింది. దీనినే ఆనంద నిలయ విమానం అంటారు. ఈ గర్భాలయంలో శ్రీ స్వామివారి సన్నిధిలో వివిధ ఉత్సవ మూర్తులతో పాటు పవిత్ర సాలగ్రామాలు కూడా నిత్యాభిషేకార్చనలను, నివేదనలను అందుకుంటూ ఉన్నాయి. ఈ గర్భాలయంలో స్వామివారికి కుడివైపున ఆగ్నేయ మూలకు, ఎడమవైపున ఈశాన్య మూలకు బ్రహ్మోఖండం (బ్రహ్మదేవుడు వెలిగించిన అఖండ దీపపు జ్యోతులు) అనే దీపారాధన నిత్యం వెలుగుతూ ఉంటాయి. తొలిగా దీనిని బ్రహ్మదేవుడు వెలిగించాడని ఐతిహ్యం.



ఇంతలో భరద్వాజుని వంతు వచ్చింది.

శ్లో॥ భగవాన్ భార్గవీకాంతో భక్తాభీప్సిత దాయకః
భక్తస్య వేంకటేశాఖ్యో భరద్వాజస్య మే గతిః

భార్గవి అనగా లక్ష్మి. సాక్షాత్తు భార్గవీకాంతుడు శ్రీనివాసుడు. భక్తుల కోరికలన్నింటిని తీరుస్తున్నాడు. అలాంటి వేంకటేశ్వరుణ్ణి భరద్వాజుడను నేను శరణాగతి వేడుతున్నాను. నాకు ఆయన తప్ప వేరే గతి లేదు.

తదుపరి విశ్వామిత్రుడు ఇలా అన్నారు.

శ్లో॥ విరాట్ విష్ణుః విధాతా చ విశ్వం విజ్ఞాన విగ్రహః
విశ్వామిత్ర స్య శరణం వేంకటేశ విభుస్సదా

విరాట్ పురుషుడైన శ్రీమహావిష్ణువే ఇప్పటి ఈ శ్రీ వేంకటేశ్వరుడు. ఆయనే విధాత. విజ్ఞాన విగ్రహుడైన ఆ శ్రీనివాసుడే విశ్వమంతా కూడ. అలాంటి జగత్ప్రభువును, శ్రీ వేంకటేశ్వరుణ్ణి ఈ విశ్వామిత్రమహర్షి శరణం అంటున్నాడు.

పిదప అత్రిమహర్షి ఇలా చెప్పారు.

శ్లో॥ అకారాది క్ష కారాంత, వర్ణై యః ప్రతిపాద్యతే
కలౌ స వేంకటేశాఖ్యః, శరణం మే రమాపతిః

అ కారం మొదలుగా క్ష కారాంతం వరకు ఉన్న అన్ని అక్షరాలలో ప్రతిపాదింపబడిన రమాపతి ఈ కలియుగంలో శ్రీవేంకటేశ్వరునిగా దర్శనమిస్తున్నాడు. నేను అత్రిమహర్షిని ఆ స్వామివారిని శరణం అంటున్నాను.

ఆ తర్వాత గౌతమ మహర్షి వంతు వచ్చింది.

శ్లో॥ గౌః గౌరీశ ప్రియో నిత్యం, గోవిందో గోపతి ర్విభుః
శరణం గౌతమస్యాస్తు వేంకటాద్రి శిరోమణిః

గౌరీప్రియుడు పరమేశ్వరుడు. ఆయనకు అత్యంత ప్రియుడు ఈ గోవిందుడు. గోవులకు పాలకుడు. గోపికలకు పతి. సమస్త జీవులకు విభుడు! ... ఇన్ని విధాలుగా భాసిస్తూ ప్రస్తుతం వేంకటాద్రి

ధృవమూర్తి

ప్రతిరోజు తెల్లవారుజామున భక్తులు, యాత్రికులు ఆనందంగా దర్శించి పులకించే దివ్యమనోహరమూర్తి ఈ మూలవిరాట్టు. గర్భాలయంలో కొలువై దర్శనమిస్తూ అందర్నీ అలరిస్తూ ఉన్న శ్రీ వేంకటేశ్వరుడు నిలువెత్తు దివ్యసాలగ్రామ శిలామూర్తిని దర్శించడం కోసమే తిరుమల యాత్ర చేస్తారు. ప్రతిరోజు రాత్రి ఏకాంతసేవ అనంతరం బ్రాహ్మీ ముహూర్తంలో దేవతలు కూడ ఈ దివ్యమంగళమూర్తిని దర్శించి ఆరాధించడానికి వస్తారని ప్రసిద్ధి. తోమాలసేవ, అర్చన, అష్టదళపాదపద్మారాధన, పూలంగిసేవ, అభిషేకం మొదలైనవన్నీ మూలమూర్తికే శోభాయమానంగా జరుగుతాయి. అభిషేకానంతరం ఈ మూలమూర్తికి నొసటన ఊర్ధ్వపుండ్రాలు సమర్పిస్తారు.



శిరోమణిగా దర్శనమిస్తున్న శ్రీనివాస భగవానుణ్ణి, ఇదిగో! ఈ గౌతముడు శరణం వేడుతున్నాడు.

ఆ తర్వాత వంతు జమదగ్నికి వచ్చింది.

శ్లో॥ జగత్కర్తా జగద్భర్తా జగద్ధర్తా జగన్మయః
జమదగ్నేః ప్రపన్నస్య జీవేశో వేంకటేశ్వరః


సమస్త జగాలను నడిపిస్తున్న కర్త! భరిస్తున్న భారకుడు! ధరిస్తున్నవాడు కూడా ఆ స్వామే. ఇన్ని రకాలుగా భాసిస్తూ విశ్వవ్యాపకుడైన జగన్మయుడు, సకల జీవేశుడు అయిన వేంకటేశ్వరుణ్ణి శరణం అంటున్నాడు ఈ జమదగ్ని.

చివరగా వశిష్ఠమహర్షి ఇలా పలికారు.

శ్లో॥ వస్తువిజ్ఞాన మాత్రం య న్నిర్విశేషం శుభం చ సత్
తత్ బ్రహ్మైవాహ మన్వీతి వేంకటేశం భజే సదా ॥

ఆశ్రితులైన భక్తులకు సంపూర్ణంగా సర్వశుభాలను అనుగ్రహిస్తూ సాక్షాత్తు పరబ్రహ్మ తత్త్వంగా ప్రకాశిస్తున్న శ్రీ వేంకటేశ్వర భగవానుణ్ణి ఈ వశిష్ఠమహర్షి నిత్యమూ భజిస్తున్నాడు. సభలోని బ్రహ్మాది దేవతలందరూ చప్పట్లు చరిచారు. చాలా మెచ్చుకొన్నారు.

వెంటనే శ్రీ వేంకటభగవానుడు మందస్మిత వదనారవిందంతో భక్తులందరినీ చూస్తూ, సప్తర్షులతో ఇలా అన్నాడు. మహర్షులారా! మీరు చేసిన ఈ స్తోత్రాలు చాల మహిమాన్వితాలు. వీటిని ఎవరు పఠించినా, పారాయణం చేసినా, సకల భయాలు పోతాయి. దోషాలు నశిస్తాయి. అంతమాత్రమే కాదు. సర్వశ్రేయస్సులు, సర్వశుభాలు కలుగుతాయి. సర్వసంపదలతో వర్ధిల్లుతారు. అంటూ రత్నశాలువలతో సప్తర్షులను సత్కరిస్తూ దివ్యాశీస్సులతో అనుగ్రహించాడు.



కౌతుక మూర్తి



ఈ మూర్తికే వైఖానస ఆగమం ప్రకారం కౌతుకమూర్తి, పురుషబేరం అనే పేర్లు వ్యవహారంలో ఉన్నాయి. భోగశ్రీనివాసమూర్తినే 'మనవాళ పెరుమాళ్' అని కూడా పిలుస్తారు. ప్రతిరోజు తెల్లవారు జామున సుప్రభాతం అనంతరం తోమాల సేవకు ముందుగా ఈ భోగశ్రీనివాస మూర్తికి ఆకాశగంగ తీర్థ జలాలతో నిత్యాభిషేకం జరుగుతుంది. శ్రీనివాసుని మూలమూర్తికి బదులుగా నిత్యమూ అభిషేకాల్ని చేయించు కుంటున్న దివ్యమూర్తి ఈ భోగమూర్తి. సహస్ర కలశాభిషేకంలో ఈ భోగ శ్రీనివాసమూర్తిని స్నానపీఠంపై గరుడాళ్వారుకు ఎదురుగ వేంచేపు చేస్తారు. ఆ సమయంలో ఆనంద నిలయంలో ఉన్న మూలమూర్తితో బయట బంగారు వాకిలి ముందు స్నాన పీఠంపై ఉన్న భోగమూర్తిని పట్టుదారంతోగాని, బంగారు తీగతోకాని కట్టి అనుసంధానిస్తారు.



శ్లో॥ సప్తర్షి రచితం స్తోత్రం
సర్వదా యః పఠేన్నరం
సోఽ భయం ప్రాప్నుయాత్
సత్యం సర్వత్ర విజయీ భవేత్.

ఇలాగ సప్తర్షులు తమయాత్రను భూలోక వైకుంఠంలో సిద్ధిప్రదం చేసుకొని ఆ వైకుంఠదివ్యధామంలో తామనుభవించిన, అనుభూతి చెందిన ఆధ్యాత్మికరసానందాన్ని నెమరు వేసుకొంటూ, నక్షత్రమండలం చేరుకొన్నారు. ఇలా సప్తర్షులు చేసిన సప్తగిరీశుని స్తోత్రాలు నాటినుంచి నేటికీ అటు వేంకటభగవానునికీ, ఇటు వేంకటేశుని భక్తులకు ప్రీతికారకములై వరలుతున్నాయి.

శ్లో॥ నమః శ్రీ వేంకటేశాయ ।
శుద్ధజ్ఞాన స్వరూపిణే
వాసుదేవాయ శాంతాయ ।
శ్రీనివాసాయమంగళమ్.

ఇలా సప్తర్షులు సప్తగిరీశుని మీద చెప్పిన స్తోత్రాలు శ్రీ వేంకటేశ్వరునికి ప్రీతికారకాలయ్యాయి అంతేకాదు భక్తులకు కలిసంతారకములై వరలినాయి.

ఈ సప్తర్షులు ఆశువుగా చెప్పిన స్తోత్రాలను విన్నా, పఠించినా, భయం పోతుంది. సర్వదా విజయం సిద్ధిస్తుంది అని బ్రహ్మాది దేవతలు ఇలా అన్నారు.

పాపకార్యములనుంచి నివారించువాడు, హితము కూర్చువాడు, రహస్యములను కాపాడువాడు, మంచిని ప్రశంసించువాడు, ఆపదలలో విడిచిపోనివాడు, అవసరానికి ఆదుకొనువాడు, ఇట్టివాడే మంచిస్నేహితుడని సత్పురుషులు వచించారు.

కొలువు శ్రీనివాసమూర్తి



ఈయనకే కొలువు శ్రీనివాసమూర్తి, లేఖన శ్రీనిమాసమూర్తి, దర్బారు శ్రీనివాసమూర్తి, అళగప్పిరనాళ్ బలిబేరం, అనిరుద్ధబేరం అనే వేర్వేరు పేర్లు ఉన్నాయి. శ్రీవారి మూలమూర్తికి నకలు పంచలోహ ప్రతిమగా చెప్పబడుతూ ఉన్న ఈ కొలువు శ్రీనివాసమూర్తి ఎత్తు రెండు అడుగులు మాత్రమే. ఈ మూర్తి క్రీ.శ. 826 వ సంవత్సరం నాటిదని భావిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం తోమాలసేవ అయిన వెంటనే బంగారు వాకిలి లోపల స్నపన మండపంలో బంగారు సింహాసనంపైన ఈ కొలువు శ్రీనివాసమూర్తిని ఆసీనుల్ని చేస్తారు. అప్పుడు జరిగే పంచాంగశ్రవణంలో ఆస్థాన సిద్ధాంతి వచ్చి శ్రీనివాసుని సన్నిధిలో ఆనాటి తిథి, వార, నక్షత్ర ఉత్సవ విశేషాలను, సేవలను విన్నవించుకుంటారు.

శ్రీ వేంకటేశ్వరుని దయాగుణ వైభవం

సముద్రాల శఠగోపాచార్యులు, 9848373067

సర్వేశ్వరుడు, సర్వజగద్రక్షకుడు ఐన శ్రీమన్నారాయణునిలో ఉండే అనంతమైన కల్యాణగుణములను లెక్కించడం ఎవరివల్లా సాధ్యం కాదు, పరమాత్మలో దోషాలు అసలే లేనందువలన దోషాలను కూడా లెక్కించలేము.

ఎంత గొప్ప వేటగాడైనా అతనిదగ్గర బాణాలు అయిపోయి వెనుదిరుగాల్సిందే, అంతేకాని ఆకాశంలో స్థలంలేక కాదు. అనే రీతిలోనే భగవంతుని గుణాలను లెక్కించాలనే తపన ఉన్నా, లెక్కించడం ప్రారంభించి తమ శక్తి సరిపోక మధ్యలోనే వెనుదిరుగాల్సిందే. అంతేకాని పరమాత్మలో గుణాలు పూర్తయిపోయి కాదు

భగవంతునిలో ఉన్న గుణాలను అన్నింటిని లెక్కించే సామర్థ్యం ఎవరికీ లేదు. అయినా భగవద్భక్తి తత్పరులు ఆయన గుణాలను కీర్తించకుండా, పరమాత్మ యొక్క దివ్యమంగళ విగ్రహసౌందర్యాన్ని దర్శించకుండా ఉండలేరు. వాల్మీకి వ్యాసాది మహర్షులు సంస్కృతభాషలో పురాణేతిహాసాల్లో పరమాత్మ గుణాలను కీర్తించినట్లే ఆళ్వారులు భక్తిపారవశ్యంతో ద్రావిడభాషలో పాశురాలద్వారా భగవంతుని గుణాలను కీర్తించినారు.

యామునాచార్యులు, కూరేశులు, పరాశరభట్టర్ మొదలైన ఆచార్యులు రచించిన స్తోత్రాలలో విస్తృతంగా భగవంతుని గుణాలు కీర్తించబడినాయి. అయితే భగవంతుని గుణరాశి నుండి ఒక్క గుణాన్నే ప్రధానంగా స్వీకరించి కీర్తిస్తూ రచించిన స్తోత్రాలు మాత్రం రెండే రెండు. అవి క్షమాషోడశి, దయాశతకము అనేవి.



భగవద్రామానుజుల ప్రధానశిష్యులైన కూరేశుల యొక్క కుమారులిద్దరిలో వేదవ్యాసభట్టర్ ఒకరు. వారి మనుమలైన వేదాచార్యభట్టర్ వారు భూతల పరమపదంగా కీర్తించబడే శ్రీరంగ క్షేత్రానికి అధిపతియైన శ్రీరంగనాథుని క్షమా గుణాన్ని కీర్తిస్తూ "క్షమాషోడశి" అనే స్తోత్రాన్ని రచించారు.

కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవేంకటేశ్వర స్వామివారియొక్క దయాగుణ వైభవాన్ని వర్ణిస్తూ

ఉగ్రశ్రీనివాసమూర్తి



శ్రీదేవిభూదేవి సహిత శ్రీ ఉగ్రశ్రీనివాస మూర్తికే వేంకటతురైనార్, స్నవనబేరం, స్నవనమూర్తి, అచ్యుతబేరం అనే పేర్లు తిరుమల ఆలయ సంప్రదాయంలో ఉన్నాయి. స్నపనబేరం అని పిలువబడుతున్న ఈ మూర్తికి నిత్యాభిషేకం నిర్వహించడం లేదు. సంవత్సరంలో ద్వాదశ తిరువారాధననాడు కార్తీకద్వాదశి అనే పర్వదినాల్లో మాత్రమే ఈ ఉగ్రశ్రీనివాసమూర్తికి ఆస్థానం జరుగుతుంది. సూర్యోదయం అయిన తరువాత వెలుగులు ఈ మూర్తికి సోకితే ఉగ్రత్వం వస్తుందని పై రెండురోజుల్లో జరిగే ఉత్సవాల్లో సూర్యోదయానికి చాలా ముందుగానే తెల్లవారుజామున మూడుగంటల మధ్య జరుపబడుతుంది. ద్వాదశ తిరువారాదన నాడు రాత్రి పదిగంటలకు బంగారు వాకిలి ముందున్న ఘంటామండపంలోకి దేవేరులతో శ్రీ ఉగ్రశ్రీనివాసమూర్తిని వేంచేపు చేసి తిరుమంజనాదులు నిర్వహించి నివేదనం చేస్తారు.



"దయాశతకము" అనే ఒక అద్భుతమైన స్తోత్రాన్ని శతాధిక గ్రంథకర్తలైన వేదాంతదేశికులవారు రచించారు.

ఊర్ధ్వ లోకాలకు చెందిన దేవతాగణాన్ని, మధ్యలోకంగా ప్రసిద్ధిగాంచిన మన భూలోకవాసులందరినీ ఏకకాలంలో అనుగ్రహించేది శ్రీనివాసుడు. ఆపద్బాంధవుడిగా, ఆశ్రిత వత్సలుడిగా, భక్తుల కొంగుబంగారంగా కీర్తింపబడుతూ వేంకటాచలంపై కొలువుదీరాడు. శ్రీనివాసుని దయాగుణమును కడు రమ్యంగా కీర్తిస్తూ వేదాంతదేశికులు ఒక శతకాన్ని మనకందించారు. అందులోని విశేషాలను స్మరిద్దాం.

శ్రీనివాసుని దయ చెరుకురస ప్రవాహము వంటిది. చెరుకురస ప్రవాహం గడ్డకడితే కలకండగా మారినట్లు శ్రీనివాసుని దయాప్రవాహం గడ్డకట్టి కొండగా మారింది. ఆ కొండయే వేంకటాచలమని, అట్టి వేంకటాచలానికి నమస్కరిస్తున్నాను అంటూ వేదాంతదేశికులు శ్రీనివాసుని దయకు నమస్కరిస్తూ దయాశతక రచనకు శ్రీకారం చుట్టారు.

శ్రీనివాసుని దయయే మూర్తీభవించి లక్ష్మీదేవి రూపంలో నిలిచి అందరికీ శ్రేయస్సులను అనుగ్రహిస్తూ ఉన్నందున లక్ష్మీదేవికి ప్రణామములను సమర్పిస్తున్నాను.

"సమస్తజననీం వందే చైతన్యస్తన్యదాయినీమ్ ।
శ్రేయసీం శ్రీనివాసస్య కరుణామివరూపిణీమ్ ॥"

అని వేదాంతదేశికులు పేర్కొన్నారు.

గంగాప్రవాహం మూడు పాయలుగా మారినట్లు శ్రీనివాసుని దయాగుణం కూడా ఆ స్వామిద్వారా, లక్ష్మీదేవిద్వారా, వేంకటాచల పర్వత రూపంలో ముప్పేటగా భక్తులను అనుగ్రహిస్తున్నదని వేదాంతదేశికులు భావించారు.

ఉత్సవమూర్తి



మలయకునియనిన్రపెరుమాళ్, ఉత్సవబేరం, సత్యబేరం, మలయప్పస్వామి అని ఈ ఉత్సవ శ్రీనివాసమూర్తికి తిరుమల ఆలయ వ్యవహారంలో పేర్లు వినబడుతున్నాయి. విస్తృతంగా ప్రచారం పొందిన పేరు శ్రీ మలయప్పస్వామి. తిరుమల ఆనందనిలయంలో శ్రీ వేంకటేశ్వరస్వామికి ఉన్న ఐదు మూర్తులలో శ్రీదేవి భూదేవి సమేతంగా ఉన్న శ్రీ మలయప్పస్వామివారి పంచలోహమూర్తి అయిదవది. శ్రీవారి ఆలయంలో శ్రీస్వామివారి ధృవమూర్తికి కుడివైపున దక్షిణం చివరకు ఒక పీఠంపై ఎప్పుడూ ఈ మూర్తులు వేంచేసి దర్శనమిస్తుంటారు. వివిధ అలంకారాలతో, ఆభరణాలతో ఆనందింపజేస్తూ చరిస్తూ ఉన్న మూడు అడుగుల ఎత్తు ఉన్న పంచలోహమూర్తి ఈ మలయప్పస్వామి. భక్తుల దగ్గరికి వచ్చి దర్శనమిచ్చేస్వామి శ్రీ మలయప్పస్వామి.

శ్రీనివాసుడు బోధ (జ్ఞాన) బల, ఐశ్వర్య, వీర్య, శక్తి, తేజస్సులు అనే షాడ్గుణ్య (ఆరు గుణాలతో) పరిపూర్ణుడు. ఆ స్వామిలో ఈ దయ అనే గుణం లేకపోతే ఆ ఆరు గుణాలు భక్తులను ఉద్ధరించుటకు ఉపకరించకుండా దోషాలుగా పరిణమించే స్థితి ఏర్పడేది అని దేశికులు దయాశతకంలోని 15వ శ్లోకంలో తెలిపారు.

సంకల్పమాత్రముననే సమస్త చేతనాచేతన వర్గాన్ని సాక్షాత్కరించుకొనగలిగేవాడు భగవంతుడు. ఆయన జ్ఞానానికి దయ కూడకపోతే చేతనులలోని దోషాలు భగవంతుని ఆగ్రహానికి గురగునట్లు చేసేవి. అట్లు కాకుండా దయాగుణము స్వామి అనుగ్రహానికి చేతనులు పాత్రులగునట్లు చేసెను.

శ్రీనివాసునియొక్క అనంతగుణాలలో దయాగుణానికి సామ్రాజ్ఞిగా ఉండే వైభవం కలదు. మనమేమో సకలవిధ అపరాధములకు చక్రవర్తులవంటివారము. ఇలాంటి మన స్థితిని గమనించి మనల్నందరిని శ్రీనివాసుని పాదాలదగ్గరకు ప్రేమతో చేర్చి, ఉద్ధరింపవలసినదిగా భక్తజనులందరి పక్షాన వేదాంతదేశికులు శ్రీనివాసుని దయాగుణాన్ని

"అహమస్మి అపరాధచక్రవర్తీ కరుణే త్వం చ గుణేషు సార్వభౌమీ।
విదుషీస్థితి మీదృశీం స్వయం మాం వృషశైలేశ్వర పాదసాత్ కురు త్వమ్॥"

అనే శ్లోకంతో స్తుతించారు.



శ్రీవేంకటేశ్వరుడేమో మహోన్నతుడు. గుహుడు, సుగ్రీవుడు, శబరి, కుచేలుడు, కుబ్జ, గొల్లపడుచులు, మాలాకారుడు అనేవారేమో సామాన్యులు. ఎక్కువ తక్కువలను తొలగించి, జలప్రవాహం మిట్టపల్లాలను సమం చేసినట్లు శ్రీవేంకటేశ్వరుని దయాగుణ ప్రవాహం అందరినీ ఒక్కదగ్గరకు చేర్చునది అని దేశికులు పేర్కొన్నారు.

పర్వతమైనా, పరమాణువైనా లోతైన నీటిలో మునిగిపోవడంలో భేదం లేనట్లే, శ్రీవేంకటేశ్వరుని దయాప్రవాహం ఎక్కువ తక్కువలు అనే తేడా లేకుండా అందరినీ సమానం చేస్తుందని వేదాంతదేశికులు అంటారు.

ఓ శ్రీనివాసుని దయాగుణమా! మావటివాడు సురక్షితమార్గాన్ని చూపినా కొన్ని ఏనుగులు ఆ మార్గంలో కాక ప్రమాదం కలిగే

చందనపు అర



విమాన ప్రదక్షిణ మార్గంలో ఉత్తరం దిక్కున వాయువ్య మూలకు ఒక గది ఇనుపకడ్డీల వాకిళ్ళతో తూర్పు ముఖంగా ఉంటుంది. దీన్నే "చందనపు అర" అంటారు. ఈ అరలో ప్రతినిత్యం శ్రీస్వామివారి ఆలయానికి అవసరమయ్యే చందనం తయారుచేయబడుతుంది. ఇక్కడ ఈ గదిలో గంధం తీయడానికి అనువుగా ఉండే ఎత్తైన సానరాళ్ళు ఏర్పాటు చేయబడి ఉన్నాయి. పెద్ద తిరుగలి రాళ్ళ మాదిరిగా ఉన్న ఈ సానరాళ్ళమీద గంధంచెక్కలను చక్కగా అరగదీస్తూ మెత్తని చందన లేపాన్ని తయారు చేస్తారు. ప్రతిరోజు జరిగే ఆర్జిత వసంతోత్సవంలో ఈ చందనాన్ని, పసుపుముద్దలను ఉపయోగిస్తారు. మూలమూర్తికి జరిగే శుక్రవారాభిషేకంలో ఈ చందనపు అరలో తయారు చేయబడిన చందనాన్ని, పచ్చ కర్పూరం, కుంకుమపువ్వుతో కలిపి పరిమళభరితం చేస్తారు.

పెదదారిలో పరుగెత్తాయి. లోకంలో కొందరు మానవులు భగవంతుని కటాక్షముచేత సదాచార్యులవద్దకు చేరి శాస్త్రవిజ్ఞానాన్ని, సంప్రదాయ విద్యలను, మంత్రోపదేశములను పొందుతారు. సదసద్వివేకాన్ని కలిగియుండి కూడా సన్మార్గంలో నడువగలిగేందుకు అవసరమైన మనోబలం లేక, విషయాలపై ఆసక్తిచేత అల్పభోగానుభవమునకై ప్రవర్తిస్తుంటారు.

అట్లాగే మావటివాడు అంకుశంతో మృదువైన కుంభస్థలంలో గట్టిగా పొడిచి అదుపులో పెట్టబోతాడు. అతని నియంత్రణలోకి రాని మదగజం మావటివాడు కూడా క్రిందపడునట్లుగా పరుగు లంఘించుకుంటుంది. కొందరు మానవులు తమను కని పెంచి పెద్దచేసిన తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులు మరియు శ్రేయోభిలాషులైన స్నేహితులు దుష్కార్యాలను చేయకూడదని చెప్పినా వినరు. ఒకటికి పదిసార్లు గద్దించినా, శిక్షించినా గర్వాతిశయంతో పశ్చాత్తాపం చెందకుండా మంచి మాటలను చెప్పినవారినే మూర్ఖులని భావిస్తూ పాపకార్యాలను చేస్తూ ఉంటారు.

ఏనుగు స్నానం చేసిన తరువాత తొండంతో మట్టిని తనమీద పోసుకుంటుంది. దుష్కృత్యాలవల్ల సంక్రమించిన మాలిన్యాన్ని సదాచార్యులు మంత్రోదకంచేత శుద్ధిచేసినా, పూర్వాభ్యాసాన్ని వదలక మళ్ళీ దురాలోచనలను చేయడం, దుర్భాష లాడడం, దుష్ప్రవర్తనను కలిగియుండడంలోనే కొందరు ఆసక్తులై ఉంటారు.

ఓ దయాగుణమా! నీవు నన్ను సంస్కరించాలని, విశ్వంలో ఎన్నెన్ని ఉపకారాలు, ఉపచారాలు ఉన్నాయో అన్నింటినీ నీవు నాకు అందిస్తున్నావు. అయినప్పటికీ నేను నిన్ను గౌరవించడం లేదు. నీ మహిమకు తగినట్లుగా ప్రవర్తించడం లేదు. నిన్ను కృతజ్ఞతాబుద్ధితో స్మరించుటలేదు. ఆరాధించటమూ లేదు. ఇట్టి దుష్టచరితుడనైన నన్ను నీవు నీ అనుగ్రహమనే పెద్ద పెద్ద సంకెళ్ళతో గట్టిగా నన్ను వెనకనుండి కట్టి నీ పాదాలదగ్గర పడవేసుకో తల్లీ! అని జ్ఞానానుష్ఠాన సంపన్నుడైన వేదాంతదేశికులు శ్రీనివాసుని దయాగుణాన్ని ప్రార్థించారు.

వాస్తవానికి దేశికులవారిలో ఏ దుర్గుణాలు లేవు. అయినా వారు తమను ఒక మదపుటేనుగుతో పోల్చుకున్నారు. దురాచరణ కలవారిగా చెప్పుకున్నారు. చెడ్డపనులను చేసేవారు, దుర్మార్గంలో పయనించేవారు కూడా శ్రీవేంకటేశ్వరుని శరణు పొంది ఆ స్వామి దయకు పాత్రులు కావచ్చును అని తెలుసుకొని వారు శ్రీవేంకటేశ్వరుని శరణు వేడాలి అన్నది దేశికులవారి తపన. ఆ విధంగా దయాశతకంలో తమను తక్కువచేసుకుంటూ చెప్పుకున్నారు అని మనం భావించవలెను.

విమాన ప్రదక్షిణం




వెండివాకిలి దాటి లోపల ప్రవేశించగానే కనిపించే మార్గమే విమాన ప్రదక్షిణం. ఇది శ్రీస్వామివారి ప్రధానాలయం చుట్టూ దీర్ఘచతురస్రాకారంలో ఉన్న ప్రదక్షిణమార్గం. శ్రీస్వామివారి ప్రధాన గోపురమైన ఆనందనిలయ విమానానికి ప్రదక్షిణంగా వెళ్ళే మార్గం కావున ఈ ప్రదక్షిణ మార్గాన్ని విమాన ప్రదక్షిణమని అంటారు. నిత్యం తెల్లవారుజామున శ్రీ స్వామివారికి సుప్రభాతం జరుగుతూ ఉండే వేళల్లో భక్తులు కొందరు పుష్కరిణిలో మునకలిడి తడివస్త్రాలతో ఆలయం ప్రవేశించి ఈ విమాన ప్రదక్షిణ మార్గంలో ఆలయం చుట్టూ భక్తిప్రపత్తులతో సాగిలబడి పొర్లుదండాలు (అంగప్రదక్షిణం) చేస్తూ ఉంటారు.

శ్రీవేంకటాచలపతి పాదసన్నిధికి చేరినవారందరికీ ఐశ్వర్య, స్వర్గ, మోక్షాది అనేక ఫలితాలను అందించునట్టి శ్రీవేంకటేశ్వరుని దయాగుణ వైభవమును వేదాంత దేశికులు భక్తితో స్తుతించారు. ఈ శతకంలోని శ్లోకాలక్రమం, మరియు అందలి విశేషాలు అన్నీ శ్రీనివాసుని సంకల్పం అనే కల్పవృక్షం నుండి బలమైన గాలికి రాలిపడిన తీయమామిడిపండ్ల వంటివి

"విశ్వానుగ్రహ మాతరం వ్యతిషజత్ స్వర్గాపవర్గాం సుధా
సధ్రీచీమితి వేంకటేశ్వర కవిర్భక్త్యా దయామస్తుత।
పద్యానామిహ యద్విధేయ భగవత్సంకల్పకల్పద్రుమాత్
ఝుంఝామారుతధూత చూతనయతః సాంపాతికోఽయం క్రమః॥"

అని వేదాంతదేశికులు దయాశతకరచనను గురించి వివరించారు.



అద్భుత ప్రతిభకు సంపూర్ణోదాహరణం శ్రీవేదాంతదేశికులే. వారి బహుముఖ ప్రజ్ఞకు, ప్రతిభాపాటవాలకు నిదర్శనములుగా నిలిచేవి వారి రచనలే. శాస్త్రరంగంలో వారికి గల ప్రతిభను తత్త్వముక్తాకలాపం, న్యాయసిద్ధాంజనం, శతదూషణంవంటి గ్రంథాలు ఆవిష్కరిస్తాయి. వారికి గల సాహిత్యరంగ వైదుష్యాన్ని, యాదవాభ్యుదయం, సంకల్పసూర్యోదయం వంటి గ్రంథాలు ప్రకటిస్తాయి. పాదుకా సహస్రం, దయాశతకం వంటి స్తోత్రాలు వేదాంతదేశికుల కమనీయ కవితాశక్తిని ఆవిష్కరించునట్టివి.

వేదాంతదేశికుల దయాశతకంలోని కొన్ని శ్లోకాలను ఆధారంగా చేసుకొని మనము శ్రీవేంకటేశుని దయాగుణ వైభవాన్ని కొద్దిగా వివరించుకున్నాము.

శ్రీ విష్వక్సేనులవారు



శ్రీవారి హుండీకి ఎడమవైపు వైకుంఠ ప్రదక్షిణ ద్వారానికి పక్కన చిన్న మందిరం ఉంది. ఈ మందిరంలో విష్వక్సేనులవారి శిలామూర్తి ప్రతిష్ఠితమై ఉంది. చతుర్భుజాలు, పై రెండు చేతుల్లో శంఖు, చక్రాలు ధరించి కూర్చున్న భంగిమలో అభయ ముద్రతో, ఊర్ధ్వ పుండ్రాలతో ఉన్న వీరు శ్రీవేంకటేశ్వరస్వామి వారికి ప్రధాన సైన్యాధిపతి. ఆణివర ఆస్థానం, ఉగాది, దీపావళి ఆస్థానాల్లోను, బ్రహ్మోత్సవంవంటి విశేష ఉత్సవాల్లోను సేనాధిపతియైన విష్వక్సేనుల వారి ఉత్సవమూర్తి ప్రధానపాత్ర వహిస్తుంది. వీరి పంచలోహ విగ్రహం ప్రస్తుతం తీర్థం ఇచ్చేచోట అంకురార్పణ మండపంలో నెలకొని ఉంది.

అళగియ సింగర్

విమాన ప్రదక్షిణ మార్గంలోనే ఈశాన్యమూలన పశ్చిమాభిముఖంగా శ్రీ యోగనరసింహస్వామి ఆలయం ఉంది. గర్భాలయంలో సుమారు మూడు అడుగుల శిలా వేదికపై యోగముద్రతో నిర్మితమై ఉంది. ఈ ఆలయం చుట్టూ ప్రదక్షిణ మండపం కూడా ఉంది. శ్రీ రామానుజులవారు తిరుమల క్షేత్రంలో మరోచోట పూజలు లేకుండా ఉన్న ఈ యోగనరసింహుని శిలా ప్రతిమను తెచ్చి ఇక్కడ ప్రతిష్ఠించారని ప్రతీతి. క్రీ.శ.**1469** లోని కందాడై రామానుజ అయ్యంగారి శాసనంలో ఈ యోగనరసింహుని ప్రస్తావన ఉంది. అళగియ సింగర్ అని వేంకటాత్తరి (వేంకటశైలంపై ఉన్న సింహం) అని ఈ యోగనరసింహస్వామిని శాసనాలలో ప్రస్తావించారు. ఈ యోగనరసింహునికి ప్రతి శనివారంనాడు అభిషేకం, పూజానివేదనలు జరుపబడుతున్నాయి. ప్రతిసంవత్సరం వైశాఖమాసంలో శ్రీనృసింహజయంతి నాడు ఘనంగా పూజలు జరుపబడుతున్నాయి.

జడభరతుడు

డా॥ కొడిమడుగు నాగేశ్వర శాస్త్రి

పరతత్వ సాధన పరిణామాలకు ఉదాహరణంగా మహాభాగవతంలో ఒక ఉపాఖ్యానం చెప్పబడింది. పంచమ స్కంధంలోని 'జడభరతోపాఖ్యానం' ఇది. ఉపనిషత్సారమై మానవ జీవితవ్యాఖ్యాన ప్రాయంగా ఈ కథ వర్ణింపబడింది.

ఋషభ చక్రవర్తికి నూరుగురు కుమారులు. వారిలో జ్యేష్ఠుడు భరతుడు. ఇతని పరిపాలన చేతనే ఈ పుణ్యభూమికి భరతఖండమనే పేరు వచ్చింది.

రాజర్షి భరతుడు తన మూడవ జన్మలో జడునివలె, బధిరునివలె, పరధ్యానంతో మెలిగిన కారణంచేత ఇతనికి జడభరతుడనే పేరు వచ్చింది. యోగాభ్యాస నిష్ఠుడైనా మమతారాహిత్యం చెందని కారణంగాభరతునికి పునర్జన్మ తప్పలేదు. భరతునికి గృహస్థధర్మం, రాజ్యాపాలనా నిర్వహణలతో పాటు భగవత్సేవ సత్కర్మ నిష్ఠ అబ్బినవి. తండ్రి దివ్య ప్రబోధానుసారంగా అనంత సుఖాన్ని చేకూర్చే తపస్సును స్వీకరించి, భరతుడు రాజ్యపాలనం తన పుత్రులకప్పగించి తపోవనాలకేగినాడు. ప్రశాంత వాతావరణంలో ఉన్న ఆశ్రమము చేరిన భరతుడు సాలగ్రామశిలాయుతమైన గండకీ నదీ ప్రాంతంలో ఒక పర్ణశాల నిర్మించుకొని శ్రీహరిని గూర్చి జపతపోధ్యానాదులను ఆరంభించాడు.

తీవ్ర ధ్యానతపస్సమాధులచే దాదాపు చివరి మెట్టునందుకొను సమయంలో ఒక సంఘటన జరిగింది. వాడుక ప్రకారం ఒకనాడు భరతుడు గండకీ నదిలో స్నానము చేసి నీటిలో జాముసేపు కూర్చొని ప్రణవ జపము చేస్తున్నాడు. అంతలో ఒక హరిణం అక్కడికి నీరు త్రాగేందుకు వచ్చింది. అది నిండుగర్భిణి. అప్పుడే ఆ ప్రాంతంలో తిరుగుతున్న సింహమొకటి భీకరంగా గర్జించింది. ఆ లేడి భయభ్రాంతులకు లోనై ఆకసమునకెగిరి ఆవలిగట్టు చేరుచుండగా దానికి గర్భపాతమై శిశువు నీట పడింది. భయతీవ్రతచే లేడి మరణించింది. ఆ అలజడికి భరతునికి బాహ్యస్మృతి కల్గింది. పైకి తేరిపార చూశాడు. మాయాశక్తి అతని ఊర్ధ్వగతికి తలుపులు మూసింది. ప్రణవోచ్చారణ ఆగిపోయింది. ఇంకేముంది? ప్రశాంత గంభీరమైఉన్న ఆ మహాత్ముని కరుణరసార్ద్రములైన చూపులు స్తంభించాయి. మనస్సు పట్టుతప్పింది. కాగా ఇట్లు తలచాడు.

"అయ్యో! తల్లిని బాసి నీటిలోపడి అల్లాడుతున్న ఈ జింకపిల్లను కాపాడుట ధర్మంకదా! అందులో ఇది మిక్కిలి సాధుజంతువు. ఋష్యాశ్రమములలో విహరింపదగింది.

ఈ అనాథప్రాణ రక్షణం భగవత్ప్రీతికరం కదా! ఇట్టి మహోత్తమసేవాభాగ్యం నాకు లభించింది నా అదృష్టానికి హద్దులేదు" అని భరతుడు తలపోశాడు. జింకపిల్లను మెడపై వేసుకొని ఆశ్రమానికి తీసుకెళ్లి పోషింపసాగాడు. నిరంతర ఆత్మానుసంధాన

శంకుస్థాపన స్తంభం

శ్రీయోగనరసింహస్వామివారి ఆలయ ప్రదక్షిణ మార్గంలో సరిగ్గా ఈశాన్య మూలకు మధ్యలో ఒక స్తంభం ఉంది. తొండమాన్ చక్రవర్తి శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆనతి మేరకు ఆనంద నిలయ గోపుర ప్రాకారాదులను నిర్మించడానికిగాను ఈ స్తంభం దగ్గర మొట్టమొదట శంకుస్థాపన చేశాడని చెప్పబడుతున్నది. అయితే దీనిని శ్రీయోగనరసింహస్వామి ఆలయం శంకుస్థాపన స్తంభంగా కూడ పేర్కొంటారు. ఈ శిలా స్తంభం క్రింది భాగంలో నాలుగువైపులా ఆంజనేయ స్వామి శిల్పాలు మలచబడి ఉన్నాయి. ఈ స్తంభానికి ప్రదక్షిణ నమస్కారాలు చేసే భక్తులకు స్వగృహ సౌకర్యాలు త్వరలో ఏర్పడుతాయని భక్తుల విశ్వాసం. అందుకనే యోగ నరసింహస్వామికి నమస్కరించుకుని భక్తులు ఈ స్తంభం వద్దకు వచ్చి ప్రదక్షిణలు జరిపి నమస్కరించు కుంటారు. ఆ తర్వాత పరిమళపు అరవద్దకు వచ్చి స్వామికి సుగంధ ద్రవ్యాలను సిద్ధంచేసే చందనపు అరను తాకి భక్తితో కళ్ళకద్దుకుంటారు.

పరుడైన ఆ మహాయోగి మనస్సును మాయాశక్తి బంగారు సంకెళ్లతో బంధించింది. అతని సత్త్వగుణానికి ఛాయ తగ్గింది.

ఒకనాడు ఉన్నట్టుండి ఆ జింకపిల్ల ఎక్కడికో పోయింది. దాని కొరకు వెదకి వేసారినాడు. దాని వినోద విలాస చేష్టలను మాటిమాటికి స్మరిస్తూ సర్వస్వం కోల్పోయిన వాడిలాగ తహతహలాడాడు.

కొంతసేపటికి అది తిరిగిరాగా పోయిన ప్రాణములు వచ్చినంత సంతోషం కలిగింది. హరి నామస్మరణకు బదులు హరిణ నామ వ్యామోహమున పడిన భరతునికి అంత్యకాలం ఆసన్నమైనది.

కన్నుల ఎదుట హరిణరూపమే తన్నాసక్తితో చూస్తున్నట్లు భరతుని హృదయ ఫలకమున చిత్రింపబడి ఉండగా మరణం సంభవించింది.

అంత్యకాలమున ఏ భావముండునో జన్మాంతరమున అదే సిద్ధికలుగుననే గీత వచనం ప్రత్యక్షర సత్యమైంది. అంత్యకాల భావస్ఫూర్తికి ఎంతశక్తికలదో కదా! దానిని బట్టి ఉత్తర జన్మ నిర్ణయమౌతుంది. భరతుడు జింకగా జన్మించాడు. అతని యోగాభ్యాస బలము పూర్వస్మృతిని చేకూర్చింది.

రెండవ జన్మలో భరతుడు ఎంతో నిర్వేదము చెందాడు. తన పొరబాటు తెలియవచ్చింది. పశ్చాత్తప్తుడై హరిణ రూపంలో భరతుడు ఆశ్రమానికి చేరి ఎండుటాకులు, గడ్డి మేయుచు, మానసికంగా హరిధ్యానంచేస్తూ, అట్లే కృశించి గండకీ తీరమున తన మృగశరీరాన్ని వదిలాడు. భరతుడు పవిత్రుడైన 'అంగిరసుడు' అను బ్రాహ్మణునకు పుత్రుడై జన్మించాడు. పుట్టిన నాటి నుండి అతడు బ్రహ్మజ్ఞాన ప్రపూర్ణుడై విశుద్ధ సత్త్వమూర్తిగా విరాజిల్లసాగాడు. సర్వకాల సర్వావస్థలయందును అంతర్ముఖుడై ప్రవర్తించేవాడు. కాగా ఈ ప్రవర్తనచే అతనికి 'జడభరతుడు' అను పేరు ప్రసిద్ధమైంది. తండ్రి అతనికి ఉపనయనాది సంస్కారాలు చేసి వేదాది విద్యలు నేర్పించినా బలవంతమాఘుస్నానంగా వానిని గ్రహింపసాగాడు. కుమారుని ఈ విపరీత పరిణామానికి విచారించి తండ్రి కొన్నాళ్లకు దివంగతుడైనాడు, తల్లియు గతించింది. ఆ మునివర్యుడు ఎవరెట్లు నిందించినా పరిహసించినా లెక్కచేయక వారు చెప్పిన పనులన్నీ చేస్తూ కొంతకాలం గడిపాడు.

రానురాను జ్ఞాన పరిపాకంచే అతడు నిర్వికల్ప సమాధిస్థితుడై, ఇల్లు వదలి లభించింది తింటూ, ఎక్కడైనా నిద్రిస్తూ దిగంబరుడై పిశాచంలాగ ఆ భరతుడు వర్తింపసాగాడు. తాపత్రయ రహితుడై ఆనంద స్థితిలో ఉన్న భరతుని శరీరం ధృడంగా ఉండేది. అట్టి స్థితిలో ఉన్న భరతుని అతని సోదరులు జొన్నచేనికి కావలిఉండుమని నియమించారు. అతడు కదలక మెదలక చేను మంచెపై కూర్చొని ధాన్య రక్షణం గావించసాగాడు. దారిన పోవువారు ఏమిచ్చినా ప్రీతితో తింటూ రాత్రింబవళ్లు అందే నివసింపసాగాడు. కొంతకాలం గడచింది. ఒకనాడు సింధుదేశాధిపతి రహూగణుడు

తిరువిలాన్ కోయిల్

బంగారు వాకిలిదాటి లోపలికి ప్రవేశించిన వెంటనే కొద్దిచీకటిగా కనబడే చతురస్రాకారం గల స్నపన మండపం ఉంది. ఈ మండపం మధ్యలో నాలుగు స్తంభాలున్నాయి. ఈ స్తంభాలమీద బాలకృష్ణ, యోగనరసింహ, శ్రీకృష్ణ కాళీయమర్దనం, మొదలైన శిల్పాలు ఉన్నాయి. ఈ మండపాన్నే తమిళంలో తిరువిలాన్ కోయిల్ అంటారు. అంటే బాలాలయమని అర్థం. ఎప్పుడైనా గర్భాలయం లోపల గాని, బయట గాని మరమ్మతులు లేదా పునరుద్ధరణ కార్యాలు చేపట్టినట్లైతే అలాంటి సందర్భాల్లో బాలాలయం ఏర్పాటు చేసి శ్రీ స్వామివారి మూలమూర్తి తేజస్సును మరొక విగ్రహంలో ప్రాణప్రతిష్ఠ చేస్తారు. పల్లవరాణి సమవాయి భోగశ్రీనివాసమూర్తిని మూలమూర్తికి నకలు ప్రతిమగా ఇక్కడ ప్రతిష్టించి పూజలు నిర్వహించేవిధంగా కట్టడి చేసిందట. ఇక్కడి స్తంభాలు విజయనగర ఆలయ నిర్మాణరూపంలో కన్పిస్తాయి. ఈ స్తంభాలతో చేరినట్టు చెరోవైపు గదులున్నాయి. మహావిష్ణువు ఆశీన భంగిమలో కన్పించే శిల్పం ఈ మండపంలోనే ఉంది.

తత్త్వ జిజ్ఞాసతో ఇక్షుమతీ నదీతీరంలో ఉన్నకపిలమహాముని వద్దకు పల్లకి ఎక్కిపోవుచుండెను. బోయీలు మంచెపైనున్న దృఢకాయుడగు భరతుని చూచి 'మనకు వీనిని పట్టి తెచ్చినచో కొంతశ్రమతగ్గునని భావించి' అతనిని తెచ్చి పల్లకిని మోయమన్నారు.


మౌనముగా భరతుడు స్వేచ్ఛగా నడుస్తూ పల్లకిని మోయసాగాడు. రాజుకు అదరులెక్కువై ఒడలంతయు నొప్పులెత్తగా బోయిలను కోపముతో అదలించాడు. వారు సరిగా నడవని భరతుని చూపగా రాజు నిష్ఠుర వాక్యములలో అతనిని గద్దించాడు. భరతుడు ఆ రాజును వీక్షిస్తూ మౌనవ్రతం చాలించి ప్రసన్న గంభీరవాక్కులతో ఇట్లన్నాడు. "మహారాజా! నీవన్నది నిజం. అయ్యో! పాపము ముసలి వాడవే! పల్లకి భారం ఇంతదూరం ఎట్లు మోసితివని వక్రభాషణములాడావు. ఈ పల్లకి భారం నాకేమి లేదు. భౌతిక ద్వంద్వ కార్యములన్నీ దేహమునకే కాని నాకేమున్నవి. నన్ను జీవన్మృతుడనన్నావు. పుట్టినవాడు గిట్టక తప్పదు. నాప్రత్యేకత ఏమి? రాజు సేవక బంధములు విధి కృతములై శారీరకముగా ఉంటాయే కాని ఆత్మకు అవిలేవు. రాజుననే అభిమానంతో నన్నాజ్ఞాపించావు. నిన్ను ఆవరించిఉన్న అజ్ఞాన ప్రమత్తత అట్లాడించెనని నవ్వుకొంటున్నాను. నీ శిక్షలు నన్నేమి చేయగలవు?" అని మరల మౌనంగా పల్లకి మోయసాగెను. రాజు భరతుని మాటలకు ముచ్చెమటలుపోసి సంభ్రాంత చిత్తంతో పల్లకి దిగి ఆ యోగికి సాష్టాంగ నమస్కారంచేసి చేతులు జోడించి భయభక్తులతో ఇట్లన్నాడు.

"మహాత్మా! నీవు బ్రాహ్మణుడవా? అవధూతవేషంలో ఏల ఇక్కడ సంచరిస్తున్నావు? నన్ను కృతార్థునిచేయ వచ్చిన కపిలమహర్షివే అని నిన్ను తలంచుచున్నాను. నా తప్పు మన్నింపుము. నీ వాక్కులు తత్త్వశాస్త్ర సమ్మతములైఉన్నవి. నేను బ్రహ్మవిద్యను తెలిసికొన గోరి కపిల మునీంద్రునాశ్రయింప బోవుచున్నాను. నీవు ఆ మహర్షివేనా? నిన్ను ఒక్కవిషయం అడుగుచున్నాను. కుండలేనిదే నీరుతేలేము కదా! కర్మ లేకున్న లోక ప్రవృత్తి నడువదు. లోకవ్యవహారములన్నీ కర్మాధీనములు. ఏ ఆశ్రమంలో ఉన్నా లౌకిక ధర్మ ప్రవృత్తుల అనుసరించాలి. లేదంటే రాజదండనం తప్పదు. నీవు ఎంత యోగివైనా కాలోచిత ధర్మకర్మలకు విరుద్ధంగా నటించటం తప్పే అని నా అభిప్రాయము". అని అనగా జడభరతుడు ఇట్లు పల్కెను.

"రాజా! కేవల కర్మ సిద్ధాంతంతో అలౌకిక జ్ఞాన పథాన్ని తిరస్కరిస్తూ నన్నాక్షేపిస్తున్నావు. కాని కర్మమూలకమైన లోకవ్యవహారం ఎంతవరకు సత్యమో విచారింపలేకున్నావు. నీ రక్షా శిక్షలు ఎవరికి కావలి? ఈ వ్యర్థమైన రాజ్యాధికారగర్వాన్ని వదలి, ఇకనైన నారాయణచరణసేవా పరాయణుడవై బాగుపడుము" – అన్నాడు.

అంతటితో ఆ రహూగణునకు అతనిని గూర్చిన సంశయభ్రాంతులు సమసిపోయాయి. జడభరతుడు ఎంతటివాడో గ్రహించాడు. తన ఆకృత్యానికి క్షమాపణ

వైకుంఠ ప్రదక్షిణం



ముక్కోటి ప్రదక్షిణ మార్గాన్నే వైకుంఠ ప్రదక్షిణ మార్గమని అంటారు. విమాన పరిరక్షణ మార్గంలో దక్షిణం వైపున గర్భాలయానికి ఆనుకుని ఉన్న ప్రాకారానికి గల ద్వారం ద్వారా ఈ వైకుంఠం లేదా ముక్కోటి ప్రదక్షిణ మార్గంలోనికి ప్రవేశించాలి. హుండీకి ప్రక్కన గల మార్గం ద్వారా బయటకు రావాలి. ప్రతి సంవత్సరం ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశినాడు ఈ ప్రదక్షిణ మార్గం తెరుస్తారు. అంటే ప్రతి సంవత్సరం వైకుంఠ ఏకాదశినాడు, అనగా దశమినాటి అర్ధరాత్రినుండి ద్వాదశినాటి అర్ధరాత్రి వరకు తెరిచి ఉంచుతారు. మిగతా సమయాల్లో ఈ మార్గం మూసివేయ బడుతుంది. వీటిని వైకుంఠద్వారం అని అంటారు. వైకుంఠ ఏకాదశి, ద్వాదశి రోజుల్లో ఈ వైకుంఠ ప్రదక్షిణ మార్గాన్ని విద్యుద్దీపాలతో, పుష్ప మాలలతోను శోభాయమానంగా అలంకరిస్తారు. శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి చాలా దగ్గరగా ఆనుకుని ఉండే ప్రదక్షిణ మార్గమే ఇది.

కోరాడు. కపిలునికన్న ఈ మహాత్ముడే మిన్న అని నమ్మి స్థిరచిత్తంతో – "గురూత్తమా! ఇక నా సంశయాలన్నీ తీర్చగా తత్త్వజ్ఞానం ఉపదేశింపమని ప్రార్థించినాడు. అప్పుడు జడభరతుడు ఇలా బోధించాడు – "రాజవర్యా! నీ మనఃపరిణామానికి, నీ ప్రజ్ఞాశాలిత్వానికి ఎంతో సంతోషించాను. ఇక నీకు తెలియదగిన ముఖ్యాంశాలు తెల్పెదను – వినుము. నీకు నిత్యానిత్యవస్తుపరిజ్ఞానం శూన్యం. ప్రత్యక్షఫలాలన్నీ కర్మమూలాలు. అవి శాశ్వతమనే భ్రాంతితో సంసారబద్ధుడవై అపరోక్షజ్ఞానం నిత్యమని గ్రహింప లేకున్నావు. నే నందరికన్న గొప్పవాడను పల్లకి ఎక్కి తిరుగుప్రభువునని విఱ్ఱవీగుచున్నావు. ఇట్టి గర్వంతో గర్వాంధుడవగుటచే మాబోటివారికి పూజనీయుడవు కాకున్నావు. భగవత్సేవకన్న భాగవతుల సేవ గొప్పది అని పెద్దలు అందురు. వారివలన 'శాస్త్రజ్ఞానం, అనుష్ఠానం' రెండును కలసివస్తాయి గదా! అపుడు సర్వసంశయారాహిత్యం పొంది, మనస్సు పరమాత్మపై స్థిరంగా ఉంటుంది.

పూర్వము నేను భరతుడు అను రాజును. సర్వసంగ పరిత్యాగినై పరమేశ్వరారాధనము చేస్తూ ఒక హరిణశాబకస్నేహ బంధం చిక్కుపడి, జింకనైపుట్టి, ఇప్పుడు మనుష్యుడనై కర్మసంగం లేక ఇట్లు సంచరిస్తున్నాను. కావున నీవు శ్రీహరిచరణ పూజాధ్యానాదులతో తప్పక మోక్షం పొందగలవు. ఇంతకన్న సులభతరణోపాయము లేదు."పాశబద్ధో భవే జ్జీవ", అన్నట్లు జీవుడు మాయపాశబద్ధుడై వివిధ నామరూపగుణ కర్మకలాపయుక్తుడై, కడగానని ఫలాకాంక్షతో సంసారగహమున తిరుగుచుండును. అట్టియెడ అందు దాగియున్న కామక్రోధాది తస్కరులు మెల్లగా వానిజ్ఞానధనమును అంతా దోచుకొని, తుదకు బికారిని జేసి, క్రిందికి త్రోస్తారు. అందువల్ల సంసారంపై కోరిక మహాప్రమాదం. నీటిపై పడవ ఉండవచ్చుగాని, పడవలో నీరు ఉండరాదు గదా! అట్లే మానవుడు సంసారంలో ఉండవచ్చును గాని, వానిలో (అనగా మనస్సులో) సంసారం ఉండరాదు.

మనస్సును పరమాత్మపై సర్వదా నిల్పి, విరాగియై సంసారబాధ్యతలన్నీ సవరిస్తుండే సాధుపుంగవుడు మాత్రమే సర్వదుఃఖరాహిత్యమైన మోక్షసుఖాన్ని పొందుతాడు. కాబట్టి నీవు రాజభావనం వదలి, సర్వభూతహితుడవై, జితేంద్రియుడవై, గమ్యస్థానాన్ని చేరుకో. ఇదే నీకు పరమకర్తవ్యోపదేశం "సకలవేదాంత సారసంగ్రహం శీఘ్రంతరణోపాయం.'' అని చెప్పగా పరమానందభరితుడై రాజు ఇట్లు పలికెను –

